నేటి ధాత్రి
నిఖార్సయిన వార్తల నిజరూపం
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY
TELUGU DAILY

Scan QR to hear and read this news in our Netidhatri

Thuersday 12-6-2024 Pages : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 57 Rs 6.00

# Telangana People Taught A Lesson To KCR






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERBAD,NETIDHATHRI:

'Don't forget those who are in side when you are in need' is the fact everybody knows well. It is also not good on one part to neglect those who always tried to save in precarious situations. Unfortunately Kalvakuntal Chandrasekhar Rao has intentionally committed these two mistakes. Since the beginning those who are well wishers tried to caution him against such doings but KCR never cared their words. Entire Telangana society stood behind him because he promised to achieve separate state. In previous, other leaders also told like this but they could not stand till the end. They abandoned their agitation in the middle, because of attraction towards power. They relinquished their fight for the cause of Telangana for their selfish deeds in politics. Such leaders remain as opportunistic one and hated by the people. Whereas KCR stood for his word and continued his fight till the end. He continued to fight relentlessly till achieving Telangana. This is the main reason for the Telangana society stand behind him because of his determination against all the political benefits. This attitude of KCR made the Telangana people to stand in support behind and caused him to reach his goal successfully. When the people stand behind him, politically KCR rouse to top level without facing any problem. KCR also understood this nature of people and kept himself in a position to give tickets but not stand in folded hands seeking for tickets. This reason made KCR not to relinquish his ideology of Telangana. People have been voting him to power and even if he resort to resign again and again and Telangana society stood against him and wanted him to continue in the power. No leader ever wants to lose such chance to retain his leadership with such heart full support in affection receiving from the people. When he continued his Telangana ideology, entire society stood in back of him without any hesitation. When he raised the slogan of 'Jai Telangana' wealth accumulation began to run the movement. Even as minister he could not amass such a huge wealth as he continued his Telangana agitation. The main reason for such fortune of affection is 'Telangana agitation' and Telangana people and lakhs of followers. Unfortunately after attaining power, KCR neglected everyone who stands behind him during agitation and even the entire society of Telangana. In the form of TRS and BRS party was in power for ten years. Still no party worker expressed his happiness in this period. In the name of benefits of Telangana KCR totally neglected party workers is the main reason behind this. Who got benefited with the formation of Telangana? Only KCR family is the answer. Some expressing this openly and remaining are clandestinely.

Those agitators who were been well utilized during Telangana movement now totally neglected. Even in local body elections, tickets were given to those who are financially well. Such people continued to be recognised as leaders. Those who lost their properties during agitation became poor and confined to party workers level. If BRS lost 2019 elections it might have disappeared by this time. The fortune of KCR made the party to re-elect in those elections. Even this winning not made the lives of the party workers better. They had denied of opportunities. Entire car party filled with those leaders who didn't take part in the separate state agitation. Those who opposed Separate State movement began to join in BRS party. Those who newly joined the party got the posts where as the real fighters for Telagnana remained as workers keeping their hands folded before such leaders. Here is one key point to note that during Telangana movement or before 2014 no leader wanted to join in TRS. Only after coming to power they flooded into the party like frogs. Then KCR felt that by joining them into the party fold, TRS may become strengthened and all of them continue to loyal to him. If any posts offered to agitators, they may question KCR at any time when took wrong decisions or indulge in the activities those are not acceptable to them. This way of thinking made KCR to fear to offer posts to them. At the same time KCR also knows well that party workers gives first preference to their self respect. Etela Rajendar is best example for this. Losing such dedicated leader remains great loss to KCR. In any party, if workers own the party then only it survives. Unfortunately democratic values were not present inside BRS those prevail in BJP and Congress like parties. When Etela Rajendar announced that he is also owner of the party made KCR to become alert. Just by saying like this can Etela Rajendar behave like that? Immediately after 2019 elections KCR made his son KTR as working president. When Etela Rajendar like leaders won't have freedom in the party, we can easily estimate how the position of other leaders in the party.

KCR took Mahamood Ali into his Cabinet and continued his rule for three months without forming his cabinet. Even after that period KCR did not offer minister posts to Etela Rajendar and Harish Rao. Then discussions started in Telangana about the attitude of KCR. When KCR remain in Delhi looking at the politics there, Etela Rajendar looked after the party, agitation and Assembly in Telangana. Unfortunately Etela was kept in side track by KCR for some time and by the time of Warangal Municipal elections party expelled him. When come to Harish Rao, we never expect an agitation run by KCR without him. During elections Harish Rao took all the responsibilities and put all his efforts to remain the party in victory path. For this purpose he left without sleep for number of days. KCR never hesitate to keep Harish Rao also aside for some time. This attitude of KCR did not like by the Teleganana society. At the same time he filled the party with those leaders who opposed Telangana. Even KCR is committing such mistakes; Harish Rao continued his efforts to protect the party. Harish did not like to invite the Telangana opponents into the party fold. Unfortunately he forced to have discussions and facilitated them to join the party. Now no such leader is present in BRS. All of them already left in search of their political future. Those who totally rely on KCR are now left the politics. With the attitude of inviting those opportunistic leaders and by keeping distance those who are loyal to party, KCR committed great mistake which caused irreparable damage to party. Finally Council Chairman Gutta Sukhendar Reddy also left the party. Rakesh Reddy continue to hard criticiser against KCR and KTR got chance for MLC ticket. KCR did not heed the suggestions of party leaders to give ticket to a participant in the agitation. KCR created the situation which people to keep him aside. Now they voted him out of power and cautioned KCR that further BRS never be in their hearts!

- KCR neglected real fighters for Telangana
- He believed the treacherous people
- He never allowed agitators to take power
- Those who are in power never cared the agitators
- KCR had fear of agitators
- He thought that they may question him on any time
- He gave power to treacherous people to keep them silent
- Those opportunistic leaders has shown their real face
- Now he has to rely only on agitators
- Still nobody has confidence on KCR
- KCR's instable mind is the main cause for this present situation
- KCR never believe his own shadow
- At one time he kept Harish at side track who caused for the growth of party
- He also distanced Etela Rajendar who is trustworthy
- KCR invited 'darkness' by himself
- Those who praised yesterday no began scolding
- All agitators now kept BRS at side track
- Treacherous people those believed now caused to sink the party
- KCR knows well about the value of time
- He forgot all things in the arrogance of power
- Telangana people only again and again elected him treating him as people's leader
- Now they kept him out of power by voting against him
- His attitude only made him distance away from all

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

బుధవారం 12-06-2024 పేజీలు :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 63 రూ॥ 6.00




₹2K-cr worth TS land went private: Revanth

Demands cancellation of layout permission to Shaikpet land

DC CORRESPONDENT HYDERABAD, APRIL 30

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive




# సర్వే నెంబర్ "327" లో "పైకి" అనే పదంతో




# 3000 కోట్ల "భూ" కుంభకోణం!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి


GOVERNMENT OF TELANGANA
REVENUE (ASSN.III) DEPARTMENT

The Commissioner, Greater Hyderabad Municipal Corporation ...

SOMESH KUMAR
CHIEF SECRETARY TO GOVERNMENT


To
The Commissioner, Greater Hyderabad Municipal Corporation, Hyderabad.
The District Collector, Hyderabad


// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

## "సోమేశ్ కుమార్" కంటే ఒక అడుగు ముందుకేసిన "లోకేష్ కుమార్"

- రేవంత్ చెప్పినప్పుడు లెక్క 2000 కోట్లు.. నేడు మార్కెట్ లెక్క 3000 కోట్లు.!
- ఆనాడు లేఅవుట్ రద్దు చేయాలని భూ ఆక్రమణ పై పోరాడిన పీసిసి చీఫ్ "రేవంత్"
- నేడు చక చకా నడుస్తున్న లేఅవుట్ పనులు
- లేఅవుట్ "పర్మిషన్ కావాలా నాయనా".?
- చీఫ్ సెక్రటరీ కి లేఅవుట్ పర్మిషన్ కి అప్లై చేసుకుంటే కండిషన్లతో పర్మిషన్ ఇచ్చేశాడు.
- మున్సిపాలిటీ దాకా వద్దు చీఫ్ సెక్రటరీయే ముద్దు.
- గత ప్రభుత్వంలో జరిగిన "భూ దందా".
- 3000 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన వాడే భక్షించేశాడు.
- కాసు ముందు కరిగిపోయాడు MEMO- 976 జారీ చేశాడు
- స్మశాన వాటికనూ ఆక్రమించారు.
- నిన్నటి ఏలికలో "కీలక నేత" ఆదేశాలతో భూమి వశం చేసుకున్నారు.
- రాత్రికి రాత్రే రికార్డులు తారుమారు చేశారు!
- ప్రభుత్వ భూమిని ప్రైవేటు పరం చేసి "వెంచర్ చేశారు".
- "బస్తీదవాఖాన" కోసమొచ్చి "భూ దందా" మొదలుపెట్టారు.
- పీసిసి ప్రెసిడెంట్‌గా నాడు రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.
- సీఎం.గా "రేవంత్ రెడ్డి" ఏం చర్యలు తీసుకుంటారా! అని ఎదురుచూస్తున్నారు.
- "రేవంత్" బుల్డోజర్ కోసం ఎదురుచూస్తున్న "షేక్ పేట్" ప్రజలు.!
- వేసిన కేసుకు 20 రోజుల ముందే ఆర్డర్ తెచ్చుకున్న సీఎస్.!




## మీ "నేటిధాత్రి"లో త్వరలో ఎక్స్‌క్లూజివ్

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

గురువారం 13-06-2024 పేజీలు :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 63 రూ॥ 6.00




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# “సారూ” హరీష్‌కు పగ్గాలిచ్చి చూడు..!

## ఉద్యమ కాలం రోజులు తేగలడు.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

హైదరాబాద్,నేటిధాత్రి:

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటును చేయాలి. ఇది ఇటీవల కాలంలో బలంగా పార్టీలో బలంగా వినిపిస్తున్న మాట. ప్రజల్లో కూడా ఇదే చర్చ జరుగుతోంది. హరీష్‌రావును వర్కింగ్ ప్రెసిడెంటును చేస్తే తప్ప పార్టీకి మనుగడ లేదన్న మాటలే వినిపిస్తున్నాయి. నిజానికి తెరాస నిర్మాణంలో మూలం కేసిఆరే అయినా, కర్త, కర్మ,క్రియ హరీష్‌రావే అన్నది అందరికీ తెలుసు. కేటిఆర్, కవితలు ఉద్యమ శ్రీకారంలో లేరు. పార్టీ నిర్మాణ సమయంలో అమెరికాల వున్నారు. ఊరురా హరీష్‌రావు గులాబీ జెండా ఎగురవేసిన నాడు కేటిఆర్, కవితలు అమెరికాలో వున్నారు. అందువల్ల కాలంతోపాటు మనమూ కొన్ని సార్లు మారాలి. రాజకీయాల్లో వున్నవారు ఈ విషయాన్ని తప్పకుండా పాటించాలి. నిజానికి నాయకుడి వయసుకు, పరుగుకు సంబంధం వుండకూడదు. అందుకు చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ సాక్ష్యాలుగా చెప్పొచ్చు. బిఆర్‌ఎస్ అధినేత విషయంలో ఆ మాట చెప్పలేం. ఎందుకంటే ఆయన పరిగెత్తించడం తప్ప పరుగెత్తడం తెలియదు. ఈ వయసులోనే కాదు, ఏ వయసులోనైనా రాజకీయ పరుగుకు సై అనలేడు. అందువల్ల మనం పరుగెత్తలేనప్పుడు పరుగెత్తేవారిని ప్రోత్సహించాలి. ఆ విజయంలో మన గెలుపును చూసుకోవాలి. కాలానికి ఎదురీదే వారిని ప్రోత్సహించాలి. అలాంటి వారిని గుర్తించాలి. వారికి అవకాశం ఇవ్వాలి. రాజకీయ పార్టీలలో ఎవరైతే పార్టీ భవిష్యత్ నిర్మాతగా వుంటారో వారిని ఏరి కోరి ఎంచుకోవాలి. భవిష్యత్ పునాదులు బలంగా ఎవరు కాపాడుతారో వారిని ఎంపిక చేసుకోవాలి. మనమంటే నమ్మకం వుండేవారిని గుర్తించాలి. మన నమ్మకం పెంచేవారికి ప్రాదాన్యతనివ్వాలి. నిన్ను నవ్వు గొప్పగా ఆవిష్కరించుకోవాలంటే, నిన్ను ప్రేమించేవారిని పెంచుకోవాలి. వారి చేత గౌరవింపడాలి. అలాంటి నాయకుడు బిఆర్‌ఎస్‌లో హరీష్‌రావు వున్నాడు. అలాగని కేటిఆర్, కవితలు లేరా? అన్న ప్రశ్న ఉత్పన్నం కావొచ్చు. అయితే వారసులు అన్ని వేళలా ఉపయోగపడకపోవచ్చు. పైగా బిఆర్‌ఎస్ లాంటి ఉద్యమ పార్టీకి అసలే పనికి రాకపోవచ్చు. ఇక్కడ కేటిఆర్. కవితలు పోరాట యోధులు కాదని కాదు. కాని వారికన్నా ముందునుంచి వున్నవారి పర్యవేక్షణ వుంటే పార్టీకి మరింత బలం. బిఆర్‌ఎస్ బతికి బట్టకట్టాలంటే ముందు పేరు మార్చాలి. కేసిఆర్ జాతీయ రాజకీయాలు పగటి కలే. తెలంగాణ రాజకీయాలకే ఆయన దూరమయ్యాడు. జనం దూరం పెట్టారు. ఇక ఆయన రాజకీయాలు చేయడం అన్నది మాటలతో అయ్యేది కాదు. టివిల్లో కూర్చొని గంటలు గంటలు చెబితే ఓట్లు పడవు. ఇది పార్లమెంటు ఎన్నికలు నిరూపించాయి. కేసిఆర్ టివిలో కనిపిస్తే లక్షల మంది చూశారు. నాలుగు గంటలు టివిలకు అతుక్కుపోయారు.

### కేసిఆర్ బస్సుయాత్ర చేసే ఇసకేస్తే రాలనంత జనం వచ్చారు. ఇక మాకు తిరుగులేదు.

మళ్లీ మమ్మల్ని ఎవరూ ఓడించలేరు. అనుకున్నారు. కాని వచ్చిన జనం ఓట్లేయరని ఏపిలో జగన్ విషయంలో కూడా రుజువైంది. ఇటీవల ఏపిలో జరిగిన ఎన్నికల్లో జగన్ రోడ్‌షోలకు జనమే జనం..సభలకు లక్షలాది జనం తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ కూటమిని గెలిపించారు. జగన్‌ను పదకొంటు సీట్లకు పరిమితం చేశారు. ఇది ఇప్పటి రాజకీయ చిత్రం. కాదు కాదు...నిజం. జనం వచ్చారని చంకలు గుద్దుకునే రోజులు కాదు. జనం వచ్చినంత మాత్రాన ఓట్లేయరు. ఇప్పటికైనా కేసిఆర్ తెలుసుకోవాలి. పార్టీని ప్రక్షాళన చేయాలి. ముఖ్యంగా పార్టీ పగ్గాలు హరీష్‌రావుకు అప్పగించాలి. ఇది సగటు బిఆర్‌ఎస్ కార్యకర్త మనోగతం. ఎందుకంటే పార్టీ ఆవిర్భావం నుంచి అంతో ఇంతో బిఆర్‌ఎస్ పార్టీ గ్రామీణ యంత్రాంగం వుండేది. అందుకు తోడుగా జేఏసి గ్రామ కమిటీలు, మండల కమిటీలు, నియోజకవర్గ వర్గ కమిటీలు, జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు వుండేవి. అటు పార్టీ కమిటీలు, ఇటు జేఏసి కమిటీలల్లో వున్నవాళ్లంతా బిఆర్‌ఎస్ నాయకులే వుండేవారు. దాంతో బిఆర్‌ఎస్ బలంగా వుండేది. ఎప్పుడైతే బిఆర్‌ఎస్ 2014లో అధికారంలోకి వచ్చిందో అప్పటి నుంచి ఆ కమిటీలన్నీ రద్దయ్యాయి. జేఏసిలో వున్న నాయకులంతా బిఆర్‌ఎస్ నాయకులయ్యారు. దాంతో పార్టీ బలోపేతమైనా నాయకత్వ లేమి అన్నది స్పష్టంగా కనిపించింది. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజలు కూడా పార్టీ గురించి ఆలోచించి ఓట్లు వేయలేదు. కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలన్న ఆలోచనతో గెలిపించారు. తర్వాత 2019లో తెలంగాణ ఆగమౌతుందన్న ఆందోళనతో మళ్లీ కేసిఆర్‌ను గెలించారు. దాంతో కేసిఆర్‌లో నేనేపార్టీ..పార్టీ అంటేనేనే అన్నంతగా అహం పెరిగిపోయింది. పార్టీ యంత్రాంగం లేకపోయినా ప్రజలు కేసిఆర్‌ను చూసే ఓట్లేస్తారన్నంత ధీమా మరీ పెరిగింది. కాకపోతే 2019 ఎన్నికల్లో బిఆర్‌ఎస్ గెలిచిన రోజే కేటిఆర్‌ను వర్కింగ్ ప్రెసిడెంటు చేశారు. ఆ రోజే హరీష్‌రావు లాంటి వారు ఒకింత అసహనానికి గురయ్యారు. అది తెలిసిన కేసిఆర్ హరీష్‌రావును పక్కన పెట్టారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వకుండా కాలయాపన చేశారు. ఇలా వ్యవస్థలన్నింటినీ తన గుప్పిట్లో పెట్టుకొని, నాయకులందరినీ తన బానిసలుగా చూసిన చరిత్ర కేసిఆర్‌ది.

### 2019 తర్వాత కేసిఆర్ అన్నీ తానై, అంతా తానై, ప్రతి శాఖను తన గుప్పిట్లోనే పెట్టుకున్నారు.

ఇతర మంత్రులకు ప్రాదాన్యత లేకుండా చేశారు. పనిలో పనిగా సెక్రటెరియేట్ కూల్చేశాడు. కొత్తది కట్టే క్రమంలో మంత్రులను చెల్లాచెదరు చేశాడు. ఏ మంత్రి కార్యాయలయం ఎక్కడుందో వారికే తెలియకుండాపోయింది. మంత్రులు కూడా తమ కార్యాలయాలకు వెళ్లిచేసేదేమీ లేకుండాపోయింది. ప్రగతి భవన్ చుట్టూ ప్రదక్షిణాలు చేయడం తప్ప, మంత్రులు చేసిందేమీ లేదు. దాంతో అటు కేసిఆర్‌తోపాటు, మంత్రులకు,ఎమ్మెల్యేలకు ప్రజలకు దూరం పెరిగింది. వాటికి తోడు ప్రగతిభవన్ దాటి రాని కేసిఆర్‌కు ఎమ్మెల్యేలు, మంత్రులు చేసే అరాచకాలు ఆయనకు చేరలేదు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు తయారైంది. ధరణి పేరుతో అధికారులు దందాలకు తెరలేపారు. నాయకులు తమ కన్ను పడిన భూముల కబ్జాపెట్టారు. తెలంగాణ మొత్తం ఆగం చేశారు. దాంతో ప్రజలు కేసిఆర్ పక్కన పెట్టారు. ఇక కేసిఆర్ రాజకీయాలకు పనికిరాడని ఓడించారు. సాక్ష్యాత్తు కేసిఆర్‌నే కామారెడ్డిలో ఓడించారంటే కేసిఆర్ నాయకత్వం మాకు వద్దని చెప్పినట్లే లెక్క. అయినా కేసిఆర్ పదవులు మాత్రం తన వద్దే వుంచుకున్నాడు. ఇంటి నుంచి బైటకు వెళ్లనంటాడు. కేటిఆర్ నోటి దూల కాస్త పార్టీకి తీరని నష్టం చేకూరుస్తోంది. ఇలాంటి సమయంలో పార్టీ బతికి బట్ట కట్టాలంటే కేటిఆర్‌ను వర్కింగ్ ప్రెసిడెంటు పదవి నుంచి తప్పించాలని అందరూ కోరుతున్నారు. ఆ పదవి వెంటనే హరీష్‌రావుకు ఇవ్వాలని డిమాండ్ కూడా చేస్తున్నారు. ఎందుకంటే హరీష్‌రావు మాస్ లీడర్. తెలంగాణ ఉద్యమాన్ని కేసిఆర్ ప్రారంభించిన నాటి నుంచి ఆయన వెంట నడిచాడు. తెలంగాణ పల్లె పల్లె తిరిగాడు. ప్రతి పల్లెలో తెలంగాణ జెండా ఎగురవేశారు. తెలంగాణ ప్రాంత సమస్యల మీద పూర్తి పట్టున్న నాయకుడు. ఎందుకంటే ఆ మధ్య విపరీతమైన వర్షాలు వచ్చి కడెంప్రాజెక్టు గేటు కొట్టుకుపోయింది. దాని పరిస్దితి మీద నాడు మంత్రిగా వున్న కేటిఆర్‌ను మీడియా ప్రశ్నిస్తే కడెం ప్రాజెక్టు గురించి నాకు అవగాహన లేదన్నాడు. అంటే ఆయనకు తెలంగాణ ప్రాంతం మీద పూర్తి స్దాయి అవగాహన లేదు. అమెరికా నుంచి నేరుగా వచ్చి ఎమ్మెల్యే అయి, ఉద్యమ సమయంలో సిరిసిల్లకు పరిమితమైన నేత కేటిఆర్.

### పదేళ్లపాటు మంత్రి పదవి నిర్వహించినా, కేటిఆర్‌కు అమెరికా టూర్లు. పారిశ్రామిక వేత్తలో మీటింగ్‌లు. తప్ప క్షేత్ర స్దాయి అద్యయనం ఆయన చేసింది.

జిల్లాల పరిధి మీద అవగాహన లేదు. ముఖ్యంగా నీటి పారుదల మీద అసలే అవగాహన లేదు. తెలంగాణ సమస్యలు ఆయనకు పెద్దగా తెలియవు. కార్యకర్తల కష్టాలు తెలియవు. బిఆర్‌ఎస్ నాయకులందరినీ ఆయన గుర్తుపట్టలేడు. కాని హరీష్‌రావు అలా కాదు. ఆయనకు తెలంగాణ మొత్తం తెలుసు. తెలంగాణలో ఏ జిల్లాల్లో ఏ ప్రాంతంలో ఏ సమస్యలుంటాయో తెలుసు. ప్రజల సమస్యలు తెలుసు. ప్రజలకు ఏం కావలో ఆయనకు స్పష్టత వుంది. ప్రజలను ఎలా మెప్పించాలో తెలుసు. ఎలా ఒప్పించాలో తెలుసు. ప్రజలకు ఏం చేయాలో తెలుసు. ప్రజలను ఎలా ఆకట్టుకోవాలో కూడ తెలుసు. నిత్యం ప్రజల్లో వుండడం తెలుసు. అందుకే ఆయన మాస్ లీడరయ్యాడు. ఆయనను ఇప్పుడున్న పరిస్థితుల్లో లీడర్‌ను చేస్తేనే పార్టీకి మేలు. లేకుంటే పార్టీ కుదేలు. హరీష్‌కు ప్రజల్లో వున్న క్రేజ్ వేరు. ఉద్యమ కారులందరినీ హరీష్ గుర్తుపడతాడు. ఉద్యమ కారులంతా హరీష్‌ను గౌరవిస్తారు. తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుంచి వున్న అనేక మంది ఉద్యమకారులు హరీష్‌కు సుపరిచతం. వాళ్లంతా మళ్లీ గులాబీ జెండా కిందికి రావాలంటే హరీష్ రావే కరక్టు.

- స్టీరింగ్ అప్పగించకపోతే మరింత కుదేలు.
- బీఆర్ఎస్‌లో హరీష్‌ను మించిన లీడర్ లేదు.
- ప్రజలను కదిలించే శక్తి ఆయనకు తప్ప మరెవరికీ లేదు.
- మాస్ లీడర్ ముద్ర మరొకరికి రాదు.
- క్షేత్ర స్థాయిలో బలపడాలంటే హరీషే కరక్టు.
- నాయకులు, కార్యకర్తల మనసు తెలుసుకోవడం హరీష్‌కు తెలుసు.
- జనంలోకి చొచ్చుకుపోగలడు.
- ఎంతటి పోరాటాలైనా చేయగలడు.
- ఉద్యమ మూలాలు హరీష్ కే ఎక్కువ.
- పాత తరాన్ని కలుపుకు రాగలడు.
- కొత్త తరంలో అవగాహన పెంచగలడు.
- అప్పట్లో తెలంగాణ ఎట్లా వుంది చెప్పగలడు.
- బీఆర్ఎస్ పాలనలో ఎలా మారిందో చూపగలడు.
- అందరినీ కలుపుకుపోగలడు.
- పాత, కొత్త కలయికను ఏకతాటిపైకి తేగలడు.
- సమిష్టి నిర్ణయాలు చేయగలడు.
- పార్టీకి పూర్వ వైభవాన్ని తెచ్చి పెట్టగలడు.

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

గురువారం 13-06-2024 పేజీలు :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 63 రూ॥ 6.00



## మోడీ కేబినేట్‌లో వారసులు..

# ధనవంతులు

### క్రిమినల్ కేసులు ఉన్నవారికి సైతం చోటు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
కాంగ్రెస్‌ది వారసత్వ పార్టీ అంలూ విమర్శించిన ప్రధాని మోడీకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గట్టి కౌటర్ ఇచ్చారు. మోడీ మంత్రివర్గం అంతా పరివార్ మండల్ అంటూ విమర్శలు చేశారు. అందులో ఉన్నవారంతా వారసులేనని అన్నారు. ఈ క్రమంలో ఆయన పలువురి పేర్లను కూడా ప్రకటించారు. ఇదిలావుంటే ప్రధాని మోడీ కొత్త మంత్రివర్గంలోని 71 మంది మంత్రుల్లో 70 మంది కోటీశ్వరులే ఉన్నట్లు తేలింది. 71 మంది మంత్రుల సగటు ఆస్తులు రూ.107.94 కోట్లు. ఆరుగురు మంత్రులకు రూ.100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు తమ ఎన్నికల అఫిడవిట్‌లో

7 లో

# తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

### విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది అర్హత సాధించారు. పేపర్-1లో 67.13శాతం.. పేపర్-2లో 34.18శాతం అర్హత సాధించారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పించింది. ఇక, టెట్-2024లో అర్హత

7 లో

# విద్య ద్వారానే ప్రగతి సాధ్యం

### మాజీ మంత్రి హరీశ్ రావు



**సిద్దిపేట, నేటిధాత్రి :**
విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడు వారి జీవితం మారుతుంది. ప్రజా ప్రతినిధిగా మేము, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపినప్పుడే వారికి మంచి జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేటి నుంచి పాఠశాలల ప్రారంభం నేపథ్యంలో సిద్దిపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేసి మాట్లాడారు.

రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా సిద్దిపేట జిల్లా పదో తరగతి ఫలితాల్లో

7 లో



# సిరిసిల్ల అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి సన్మానం

**సిరిసిల్ల (నేటిధాత్రి):**
ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కేటీఆర్ సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు హైద్రాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి తో పాటు డైరెక్టర్లను శాలువా కప్పి సన్మానించారు. పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. బ్యాంకు అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టనాధ్యక్షుడు జిందం చక్రపాణి, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణచందర్, మ్యాన రవి, వొజ్జెల అగ్గిరాములు ఉన్నారు.

# ఏపీలో చంద్రోదయం



- కొలువుదీరిన కొత్త ప్రభుత్వం
- సీఎంగా చంద్రబాబు ప్రమాణం
- పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- హాజరైన ప్రధాని మోడీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు
- కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టీడీపీ నినాదాలు

**విజయవాడ, నేటిధాత్రి :**
ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి

7 లో



# మంత్రిగా జనసేనాని పవన్ కళ్యాణ్

- పవన్ పేరు పిలఅవగానే నినాదాలు
- ప్రమాణం అనంతరం అన్న చిరుకు పాదాభివందనం

**విజయవాడ, నేటిధాత్రి :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. కొణిదెల

7 లో



# ప్రభుత్వం జిహెచ్ఎంసీకి అన్ని విధాల అండగా ఉంటుంది

- పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలి
- బక్రీద్ పండుగకు ఆయా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్ నగర ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని విధాల పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి ఆయా శాఖల ఉన్నతాధికారులకు సూచించారు.
జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్

7 లో

# రైతులకు అండగా వ్యవసాయ విధానాలు

- పెరుగుతున్న దిగుబడులకు అనుగుణంగా మార్పులు
- అన్నదాతల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు అవసరం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో నిర్ణయం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్‌బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్దిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమయంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన వల్ల తెలంగాణ రైతాంగానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతులకోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేందుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొందించి ముందుకు సాగాలి. వ్యవసాయంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్ళు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంటకు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటమార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

# రుణ మాఫీపై దృష్టి మరల్చేందుకే కాళేశ్వరంపై మీడియాకు లీకులు

### ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, నేటిధాత్రి :**
ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలయింది. ఇచ్చిన హామీల అమలు మరచి గత ప్రభుత్వాల పై నిందలు వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ కమీషన్ల ఏర్పాటు పేరుతో డ్రామాలు చేస్తున్నదని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రోజెక్టుల విచారణపై ఆయన స్పందించారు. విచారణ కమీషన్లు వాటి పని అవి చేసుకుంటాయి. ప్రభుత్వం ఎందుకు లీకులు ఇస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ముగిసాక హామీల అమలు పై ప్రజలు నిలదీస్తారని కమీషన్ల విచారణ పేరుతో మీడియాకు లీకులిస్తూ డ్రామాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పసలేని ఆరోపణలన్నీ వరుసగా తెలిపోతున్నాయి. కాళేశ్వరంలో నీళ్లు నిలిపి సాగు నీరు అందించకుండా తప్పు చేస్తున్నారని విమర్శించారు. నాలుగు నెలలుగా సమయం వృధా చేసి ఇప్పుడు హడావిడి చేస్తున్నారన్నారు. నీళ్లు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. పదేండ్ల క్రితం ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రంలో దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి విత్తనాల కొరతలో ప్రభుత్వ పెద్దలు పాత్ర ఉందని ఆరోపించారు. పత్తి విత్తనాల బ్లాక్ దందా పై ఓ మంత్రి పాత్ర ఉంది. ఆధారాలు రాగానే త్వరలో పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడిస్తామన్నారు. ప్రభుత్వం చేతగాని తనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం. కమీషన్ల విచారణ పేరుతో రైతు రుణమాఫీపై దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

### పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ ప్రకటించింది . పలు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఈ రోజు నుంచి మూన్ సున్ సీజన్ ప్రారంభం కానుంది. కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో గురువారం కూడా పలు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్?, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్?, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్గాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండు రోజులు గాలుల వేగం 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఉంటుందని పేర్కొంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉంటుందని అప్రమత్తం చేసింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్?కు అంతరాయం కలిగే అవకాశం ఉందని సూచించింది.



7 లో

# సామాన్యుడికి దూరంగా ఉల్లి ధరలు

- రిటైల్ మార్కెట్లో కిలో 50 రూపాయలు
- ఆందోళనలో సామాన్య ప్రజలు



# నగరంలో వర్షాలతో జాగ్రత్త

- నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్, నేటిధాత్రి :**
జీహెచ్ఎంసీ అధికారులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలం

7 లో

# ప్రజాస్వామ్యమే తెలుగుదేశం పునాది !

**డెస్క్, నేటిధాత్రి :**
భారతదేశం పునాదులే ప్రజాస్వామిక వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలం బించి, ప్రజల్లో ఉన్నంత కాలం మనగలుగుతాయి. అలాకాకుండా

7 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
13-06-2024 గురువారం

# మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ప్రెస్ మీట్ తో వారు మాట్లాడుతూ గురువారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి షాది ముబారక్ మరియు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను గణపురం మండలం ఎంపీడీవో ఆఫీసులో ఉదయం 9:00 గంటలకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుంది కావున చెక్కులు వచ్చినవారు కార్యక్రమంలో పాల్గొని చెక్కులు తీసుకోగలరని వారు తెలిపారు

# సింగరేణి డిపెండెంట్ల వయోపరిమితి పెంపు హర్షణీయం

## హెచ్ఎంఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జే శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
సింగరేణిలో డిపెండెంట్ల వయోపరిమితి వయసు 45 ఏళ్లకు పెంచడం హర్షణీయమని, వయోపరిమితి పెంపు ఏ ఒక్క యూనియన్ తో సాధ్యం కాలేదని, గతంలోనే అన్ని యూనియన్లు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నాయని,అన్ని సంఘాలతోనే సాధ్యమైందని మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జే శ్రీనివాస్ అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ సిహెచ్పిలో కార్మికులతో కరాచాలనం కార్యక్రమంలో జే శ్రీనివాస్ మాట్లాడుతూ.... సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, కార్మికుల శ్రేయస్సు కోరే సింగరేణి సీఎండీ బలరాం నాయక్ కు కార్మికుల వయోపరిమితి పెంపులో ప్రత్యేక ఘనత దక్కుతుందని అన్నారు. సిఎండి బలరాం నాయక్‌కు సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. సింగరేణిలో పేర్లు మార్పు, నూతన గనుల ఏర్పాటుకు అన్ని సంఘాలు ఏకమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని హెచ్ఎంఎస్ పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్పి ఫిట్ సెక్రటరీ చొప్పరి రామస్వామి, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న ఎంపీటీసీ



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామానికి చెందిన గజ్జల రవి మొదటగా తనకి ఊహ తెలియని వయసులోనే తండ్రి మల్లయ్యను కోల్పోయాడు. అప్పటి నుండి వాళ్ల అమ్మ గజ్జల రాజమణి అన్నీ తానే అయ్యి కుటుంబ బారాన్ని మోస్తూ తన కూతురిని ఇద్దరు కొడుకులను పోషించేది. కూతురికి కష్టపడి పెళ్లి చేసి అత్తవారింటికి పంపగా, కుటుంబ ఆర్థిక స్థోమత లేక అల్లాడుతున్న సమయంలో పెద్ద కొడుకు రాజు తల్లికి సహాయంగా వుంటూ జీవనోపాధి కోసం ఎడారి దేశానికి వెళ్లగా కాలం కాటు వేసి ప్రమాదవశాత్తు నాలుగు అంతస్తుల భవనంపై నుండి పడిపోయి వెన్నెముక విరిగిపోవడంతో మంచానికే పరిమితమై సంవత్సరం తరువాత కన్నుమూశాడు. అప్పటి నుండి కష్టాలలో ఉన్న కుటుంబంను రవి కూలీ నాలి చేసుకుంటూ, నెట్టుకొస్తున్న సమయంలో విధి మళ్ళీ తనని చిన్నచూపు చూసింది. రెండు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం తన కాళ్ళకి తీవ్ర గాయాలై ఒక కాలు పూర్తిగా పని చేయకుండా విరిగిపోయింది. ఉన్న కాస్త భూమి అమ్మి రెండు మూడు ఆపరేషన్లు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఇక మంచానికే పరిమితమైపోయి ఉండగా వయసు మీద పడినా అతని తల్లి అంతా తానై సేవలు చేస్తుండగా జూన్2న తన తల్లి అనారోగ్యంతో కొడుకుని ఒదిలి అనంత లోకాలలో కలిసిపోయింది. కడుపేద దుస్థితిలో, కదలలేని పరిస్థితి, కనీసం ఓదార్చే వారు లేక, ఒంటరిగా మిగిలిపోయి శూన్యంలోకి నెట్టివేయబడ్డ తన జీవితాన్ని ఎలా గడపాలో తెలియక దయనీయమైన స్థితిలో వున్న విషయాన్ని స్థానికులు రుద్రారం ఎంపిటీసి గుర్రం దేవిక రాజశేఖర్ కు తెలుపగా దాతల సహకారంతో సమకూర్చిన 42000 రూ.లను గజ్జెల రవికి అందజేయడం జరిగినది. ఈకార్యక్రమంలో చిలుమల శ్రీను,నాగం మోహన్, చిలుముల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష అవకతవకలపై విచారణ జరిపించాలి ఖాదర్



**వనపర్తి, నేటిధాత్రి :**
నీట్ పరీక్ష అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని నీట్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఏ మి ఏ ఖాదర్ పాషా డిమాండ్ చేశారు వనపర్తి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి హడావిడి లేకుండా సార్వత్రిక ఎన్నికలు ఫలితాలు నీట్ పరీక్ష 4 న వచ్చిన ఫలితాలలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్డీఏ ప్రకటించడం దాని వెనుక ఉన్న రహస్యం ఏమిటని ప్రశ్నించారు . 14న నీట్ పరీక్షా ఫలితాలు వెల్లడిస్తామని ప్రకటించి ఎలాంటి సమాచారం లేకుండా ముందుగా ప్రకటించడంపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత రా వడంతో వెంటనే విచారణ జరిపించాలని మళ్లీ నీట్ పరీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు వైద్య రంగంలో రాష్ట్ర అధారిత ఉమ్మడి పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అవినీతి అక్రమాలు జరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు అవినీతికి అధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఖాదర్ డిమాండ్ చేశారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**భద్రాచలం, నేటిదాత్రి :**
భద్రాచలం మండలంలో నన్నపనేని మోహన్ జడ్పీ హెచ్ ఎస్ హై స్కూల్‌లో ప్రొ,, జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టంగా చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని, నేను కూడా ఈ స్కూల్లోనే చదువుకొని డాక్టర్ అయ్యాను. మీరు కూడా మంచిగా చదువుకొని మంచి స్థాయికి రావలని కోరారు. విద్యార్థులకు బట్టలు, పాఠ్యపుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా ప్రారంభించారు. ప్రభుత్వ బడులలో చదువులు – మీ పిల్లల జీవితానికి వెలుగులు నింపాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్,నర్రా రాము,తాళ్ళపల్లి రమేష్ గౌడ్,చింతాడి రామకృష్ణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్ఆర్ జిల్లా స్థాయి సీసీపీఎల్ టోర్నమెంట్ ముగింపు

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే.



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో సీసీపీఎల్ క్రికెట్ టోర్నీ నిర్వహణ అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులి అన్నారు. చిట్యాల మండలంలో చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ జిఎస్ఆర్ – సీసీపీఎల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. సిసిపిఎల్ టోర్నీ అధ్యక్షుడు చింతల మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గెలుపొందిన ఇరు జట్లకు ప్రథమ బహుమతి కింగ్స్ – 11 టీమ్ కు ట్రోఫీతో పాటు రూ.70 వేల నగదును ఎమ్మెల్యే అందజేశారు. రెండో బహుమతిగా డ్రీమ్స్ – 11 టీమ్ కు రూ.30 వేల నగదును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడా పోటీలతో యువతకు శారీక దృఢత్వంతో పాటు స్నేహభావం పెరుగుతాయని అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని, ఓడిన వారు నిరాశ చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలన్నారు. గత రెండు నెలలుగా నూతన ఆక్షన్ పద్ధతిలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూ మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఇంత పెద్ద మెగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించిన క్రీడా కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కార్యదర్శి గడ్డం కొమరయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముకిరాల మధు వంశీ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ జిల్లా నాయకులు జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా సంబరాలు

## జనసేన కెపిహెచ్బిఅధ్యక్షులు కొల్లశంకర్.



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ప్రమాణ స్వీకారం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీసులో జన సేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భముగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా సంబరాలు చేసుకున్న జనసేన నాయకులు వీర మహిళలు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజక వర్గం మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్ మాట్లాడుతూ.... ఇది ప్రజల విజయమని దశాబ్ద కాలంగా శ్రీ పవన్ కళ్యాణ్ జన శ్రేణులు ప్రజల కొరకై పోరాడి ప్రభుత్వా న్ని ప్రశ్నించి 2024 అసెంబ్లీ ఎన్నికలలో జనసేన,టిడిపి,బిజెపి కూటమి నాయక త్వంలో జనసేన పార్టీ అధినాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 21 ఎమ్మె ల్యేలు ఘనంగా విజయాన్ని సాధించారని ఇక నుండి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పాలన జరుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజ కవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ ప్రెసి డెంట్ కలిగినీడి ప్రసాద్,పులగంసు బ్బు,బోగాది శేషగిరిరావు, పూషడపు సురేష్, శ్రీనివాస్ గోవింద,ఆవుల రంగ బాబు,బండారి వెంకటేష్ ,ఘంట నవీ న్,గుణశేఖర్, క్రాంతి కుమార్,వీర,నీర జ్,మురళి,బాలాజీ,వీర మహిళలు ఎర్ర సత్యా, అడబాల లక్ష్మి,గాలి సునీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తుల పంపిణీ



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
పాఠశాలలు పుణ ప్రారంభమైన సందర్భంగా బుధవారం రోజు జడ్చర్ల మున్సిపల్ పరిధి 10 వ వార్డ్ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జడ్చర్ల మున్సిపల్ ఛైర్పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్, జడ్పీ సీఈఓ రవీందర్, జడ్పీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య, ఎం ఈఓ మంజుల దేవి, విద్యార్ధిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను మరియు స్కూల్ డ్రెస్ లను అందజేశారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ నిత్యానందం, నాయకులు ఇర్ఫాన్, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద గారు, పాఠశాల టీచర్స్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా మొదటి రోజు ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఎన్ని విధాలుగా ప్రయోజనం పొందవచ్చు వివరించాలని బడుల పట్ల తల్లిదండ్రులకు ఆకర్షితుల అయ్యేలా ప్రైవేటు పాఠశాలలపై మోజును తగ్గించేందుకు విస్తృత ప్రచారం చేయాలని గతానికి భిన్నంగా పోస్టర్లు ముద్రించి ప్రచారం చేయాలని వారు సూచించారు. ప్రైవేటు పాఠశాలల్లో చేరితే 50,000 నుంచి లక్షన్నర వరకు ఖర్చవుతుంది ఇప్పుడు అది ఆదా చేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయండని మీ డబ్బులు మీ దగ్గరే మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర అంటూ ప్రచారం చేయాలన్నారు. ఉచిత పుస్తకాలు ఏకరూప దుస్తులు ఆరోగ్య పరీక్షలు ఉదయం రాగి జావా మధ్యాహ్నం భోజనం రీడింగ్ కారణాల సౌకర్యం డిజిటల్ తరగతి గదులు తదితర వాటిని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల పునర్ వైభవానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో రాంకుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరు మధు కత్తి సంపత్ గౌడ్ బుర్ర కొమురయ్య దాట్ల శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనింగ్ అధికారుల అండదండలతో అక్రమ ఇసుక రవాణా



**వీణవంక, నేటిధాత్రి :**
వీణవంక మండలంలోని కోర్కల్ చల్లూరు మల్లారెడ్డి పల్లె పోతిరెడ్డి పల్లె కోండపాక. గ్రామాల్లో మానేరు వాగు గుండ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంలో సహకరిస్తున్న పోలీస్ శాఖ మామూళ్ల పర్వంలో ఇసుక రవాణాను అడ్డుకోవలసిన పోలీసులే వాహన యజమానులకు కాంట్రాక్టర్లకు సహాయంగా ఉంటూ హుజురాబాద్ గుండా వరంగల్ కాజీపేట హనుమకొండ వివిధ ప్రాంతాలకు తరలించుటలో సహాయపడుతున్నారు ఈ వ్యవహారంలో మానేరు రీచ్ మల్లారెడ్డిపల్లెలోని మైనింగ్ అధికారి అండదండలతోనే ఈ మాఫియా జరుగుతుంది అధిక ఇసుక రవాణాకు కాంట్రాక్టర్లు వీలైనన్ని ట్రాక్టర్లు వాగులలో పెడుతూ రాత్రి సమయంలో కూడా రవాణాను చేయటం వలన ఘన్ముఖలా క్రాస్ గద్దపాక రెడ్డిపల్లి లక్ష్మాజిపల్లి మల్లన్నపల్లి గ్రామాల వద్ద ఇసుక ట్రాక్టర్ యజమానులు ముందుగానే వచ్చి రోడ్డుపై ఎవరు ఉన్నది లేనిది చూసుకొని ట్రాక్టర్లను పంపించడం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్ల పై మరియు యజమానులపై తగిన చర్యలు తీసుకోగలరని స్థానికులు కోరటం జరుగుతుంది.

# కేజీబీవీ నూతన తరగతి గదులను వెంటనే ప్రారంభించాలి

## ఏబీవీపీ ప్రాంత కార్య సమితి సభ్యులు రాజ్ కుమార్ డిమాండ్.



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం లోని కేజీబీవి నూతనంగా నిర్మించిన తరగతి గదులను వెంటనే ప్రారంభించాలి అని ఏబీవీపీ ప్రాంత కార్య సమితి సభ్యులు వేల్పుల రాజు కుమార్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది నిర్మించిన తరగతి గదులను విద్య సంవత్సరం లోపు ప్రారంభించిలసివున్న అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని, సరిపడా తరగతి గదుల లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నరు. కోట్లాది రూపాయల నిధులు తో నిర్మించిన తరగతి గదుల్లో ఈ విద్య సంవత్సరం బోధన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే జిల్లా అధికారులు స్పందించి వెంటనే నూతన గదులను అనుదుబాటులోకి తేవాలని అన్నారు ,దీంతో పాటు పాఠశాల లో నెలకొన్న ఇతర సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేదంటే ఏబీవీపీ అధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామపంచాయతీకి చెందిన బోయ వీరమ్మ(58) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి మాజి సర్పంచ్ సేవ్యనాయక్, మాజీ ఉప సర్పంచ్ బోయ నిలమ్మ, మాజీ వార్డు మెంబెర్ బోయ రాజు, యువసేన నాయకులు శాంతయ్య, పెద్ద వీర స్వామి, మీసాల రాజు, కుమ్మరి రాజు, మైను, రవి, రాజు, చెన్నయ్య, సురేష్, బాల రాజు, వీర స్వామి, మరియు గ్రామస్తులు యువసేన సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఎన్నో విధాలుగా ప్రయోజనం పొందవచ్చు

## భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం మైలారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు జిల్లా పరిషత్ పాఠశాలను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణరావుతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శాసనసభ్యులు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుదొడ్ల నిర్మాణాలు హ్యాండ్ వాష్ ప్లాట్ ఫారాలు మంచినీరు విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పన పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలతో పాటు అర్హతలతో పాటు శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులున్నారని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునేలా అందరూ తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను భవిష్యత్తులో ఎవరు ఏమవుతారని అడిగి తెలుకున్నారు అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు స్కూలు యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సత్యనారాయణ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభ రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలను సకల హంగులతో తీర్చిదిద్దుతున్నామని అన్నారు విద్యార్థులకు యూనిఫామ్ పక్కాగా సరిపోయేందుకు ముందుస్తుగానే కొలతలు తీసుకున్నామని ఆ ప్రకారమే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించామని అన్నారు పాఠశాలల్లో సమస్యలు లేకుండా విద్యాబోధనకు అనువుగా ఆహ్లాదకరంగా తయారు. చేసేందుకు మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు బడి ఈడు పిల్లలెవరు బడి బయట ఉండొద్దని ప్రతి ఒక్కరిని బడుల్లో చేర్పించాలని అన్నారు బడి బాట కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పిల్లలను గుర్తించాలని సూచించారు పాఠశాలల్లో జరుగుతున్న పనులు విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని పనుల్లో నాణ్యత ఉండాలని పాఠశాలలు మన పిల్లల ఉజ్వల భవిష్యత్ ను తీర్చిదిద్దే దేవాలయాలని నాణ్యతలో రాజీ పడొద్దని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని ఎంఎల్ఏ సూచించారు.
ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిఈఓ రాంకుమార్ డిఅర్డిఓ నరేష్ ఎంపిడిఓ భాస్కర్ పంచాయతీ రాజ్ ఏఈ డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ నియామకాన్ని రద్దు చేయాలి

## సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ నియామకాన్ని రద్దు చేయాలి. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ టేకుమట్ల డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ నియామకం పై విచారణ చేపట్టాలి. సీనియర్ ల కే ఇవ్వాలి అన్న జీవో నీ లెక్క చేయని జిల్లా కలెక్టర్. నియామకాన్ని రహస్యంగా ఉంచడం ,పత్రిక ప్రకటన కూడా ఇచ్చుకొని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ ? జిల్లాలో ఉన్న సీనియర్ ను కాదు అని జూనియర్ పిఈటి కి ఇవ్వడం వెనక అతర్యం ఎంటి? ఎలాంటి ప్రకటన కానీ పూర్తి స్థాయి విచారణ లేకుండా జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ నీ నియమించడం వెనుక కలెక్టర్ హస్తం? వెంటనే తొలగించి అర్హత ఉన్న ,జిల్లా లోని సీనియర్ పిడి లను నియమించాలి లేదా ఆందోళనలు తప్పవు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ అక్రమ నియామకాన్ని రద్దు చేసే విధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కసరవేణి కుమార్ ఆకునూరు జగన్ పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది అర్హత సాధించారు. పేపర్-1లో 67.13శాతం.. పేపర్-2లో 34.18శాతం అర్హత సాధించారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పించింది. ఇక, టెట్-2024లో అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డిఎస్సికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కాగా, గత మార్చి 15వ తేదీన టిజిటెట్ 2024 నోటిఫికేషన్ వెలువడగా.. పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,423 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 20వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు జూన్ 2వ తేదీతో ముగిశాయి. పేపర్-1కి 86.03 శాతం మంది, పేపర్-2కి 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాల్గి÷ అయ్యారు. పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే అర్హత సాధించారు. అభ్యర్థులు ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలతో పోలిస్తే ఈ ఏడాది పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 30.24 శాతం, పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 18.88 శాతం పెరిగిందని వెల్లడించారు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. సారి టెట్ అర్హత సాధించనివారు వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా టెట్‌లో అర్హత సాధించిన వాళ్లు డీఎస్సీకి ఎలాంటి ఫీజులేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. అందుకే తదుపరి టెట్, డీఎస్సీ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

# ఏపీలో చంద్రోదయం

**విజయవాడ, నేటిధాత్రి :**
ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ తమిళసై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో... పవన్ కల్యాణ్ (జనసేన), నారా లోకేశ్ (తెదేపా), అచ్చెన్నాయుడు (తెదేపా),కొల్లు రవీంద్ర (తెదేపా), . నాదెండ్ల మనోహర్ (జనసేన),పి. నారాయణ (తెదేపా), వంగలపూడి అనిత (తెదేపా), సత్యకుమార్ యాదవ్ (భాజపా),నిమ్మల రామానాయుడు (తెదేపా), ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా), ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా), పయ్యావుల కేశవ్ (తెదేపా), అనగాని సత్యప్రసాద్ (తెదేపా),కొలుసు పార్థసారథి (తెదేపా), డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా),గొట్టిపాటి రవి (తెదేపా), కందుల దుర్గేశ్ (జనసేన), గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా), బీసీ జనార్దన్‌రెడ్డి (తెదేపా), టీజీ భరత్ (తెదేపా),ఎస్.సవిత (తెదేపా), వాసంశెట్టి సుభాష్ (తెదేపా), కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా), మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (తెదేపా) ఉన్నారు. ప్రమాణం చేసిన వారంతా తెలుగులోనే దైవసాక్షిగా ప్రమాణాం చేశారు. ఎన్ఎండి ఫరూక్ తెలుగులోనే అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు. టిజి భరత్ ఇంగ్లీషులో ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ఒక్కొక్కరే ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఇతర పెద్దలకు అభివాదం చేశారు. చంద్రబాబు పలువురిని మోడీకి పరిచయం చేశారు. పవన్ కళ్యాణ్ వేదికపై అందరికి అభివాదం చేసి, తన అన్న చిరంజీవికి మాత్రం పాదాభివందనం చేశారు.

# మంత్రిగా జనసేనాని పవన్ కళ్యాణ్

**విజయవాడ, నేటిధాత్రి :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను అంటూ ప్రమాణం చేస్తుంటే... సభా ప్రాంగణం ఒక్కసారిగా దద్దరిల్లింది. సభకు వచ్చిన వారంతా చప్పట్లతో స్వాగతం పలికారు. ప్రమాణం చేసిన తర్వాత మంత్రి పవన్ కల్యాణ్ తన అన్న చిరంజీవి కాళ్లకు దణ్ణం పెట్టారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. పవన్ కల్యాణ్ మొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. సభలో అడుగుపెట్టీ పెట్టగానే మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. 2008లో రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్... ముందు ప్రజారాజ్యం బాధ్యతలు చేపట్టారు. ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవ్వడంతో 2014లో జనసేన పేరుతో పార్టీ పెట్టి ప్రజా సేవ చేస్తున్నారు. 2014 ఎన్డీఏకు మద్దతు ఇచ్చిన పవన్ 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మరోసారి కూటమితో కలిపి పోటీ చేశారు. పవన్ కల్యాణ్ గతంలో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మాత్రం ఒక్కచోట పిఠాపురం నుంచి పోటీ చేసి భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. పవన్ కల్యాణ్ తర్వాత నారా లోకేష్ ప్రమాణం చేశారు. లోకేష్ ఇప్పటికే ఒకసారి మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. 2014లో నవ్యాంధ్రలో కొలువుదీరిన తొలి ప్రభుత్వంలో ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు చూసుకున్నారు . అప్పుడు ఎమ్మెల్సీగా ఉంటూ మంత్రి విధులు నిర్వహించారు. ఈసారి మాత్రం మంగళగిరి నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రిగా ప్రమాణం చేశారు.

# సామాన్యుడికి దూరంగా ఉల్లి ధరలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
దేశంలో నిత్యవాసర ధరల పెరుగుదల అనూహ్యంగా ఉంది. ఉప్పులు పప్పుల ధరలు అమాంతంగా పెరిగాయి. ఎన్నికల కాలంలో పట్టించుకునే వారు లేకపోవడంతో ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇందులో నిత్యం వాడే ఉల్లికూడా చేరింది. ఎన్నికల ముందు వరకు అదుపులో ఉన్న ఉల్లిగడ్డల ధరలు మళ్లీ కొండెక్కుతున్నాయి. వర్షాకాలం ముందే వీటికి డిమాండ్ పెరిగినట్టు పేర్కొంటు న్నారు. రిటైల్ మార్కెట్లో ఇప్పుడు ఉల్లిగడ్డ కిలో 50 రూపాయాలు పలుకుతోంది. మొన్నటి వరకు 25, 30 రూపాయల మధ్య ఉన్న దర అమాంతంగా పెరిగింది. గత రెండు వారాలుగా వీటి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి. ఇటీవల వరకు కేంద్రం తీసుకున్న కొన్ని చర్యల కారణంగా ఉల్లిగడ్డల ధరలు అదుపులో ఉన్నాయి. అయితే వాటిని సడలిస్తుందన్న ఆశతో కొందరు వ్యాపారులు పెద్దయెత్తున స్టాక్‌ను నిలువచేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మహారాష్ట్రలోని నాసిక్ ఉల్లి మార్కెట్‌లో సోమవారం సాధారణ రకం ఉల్లిగడ్డలు కిలో ధర రూ.26 ఉంది. ఇదే ఉల్లిగడ్డల ధర మే 25న రూ.17 ఉంది. అదే నాణ్యమైన ఉల్లి కిలో రూ.30 వరకు అమ్ముతున్నారు. ఇప్పటివరకు ఉల్లి ఎగుమతులపై కేంద్రం విధిస్తున్న సుంకాలను త్వరలోనే రద్దు చేస్తుందన్న వార్తలతో వ్యాపారులు ఉల్లిని పెద్దయెత్తున నిల్వ ఉంచడంతో డిమాండ్‌కు సప్లయికి మధ్య వ్యత్యాసం పెరిగి ధరలు పెరుగుతున్నాయని కొందరు ఆర్థిక నిపుణులు తెలిపారు. ఉల్లి లేని వంటకం ఉప్పు లేని పప్పుతో సమానం. శాఖాహారమైనా, మాంసాహారమైనా ఉల్లిపాయ లేకుండా వంట పూర్తి కాదు. అలాంటి ఉల్లితో వ్యాపారులు ఏటా చెలగాట మాడుతూనే ఉంటారు. బ్లాక్ మార్కెట్లోకి తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తుంటారు. ప్రస్తుతం మన దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత 15 రోజులుగా ఉల్లి రేట్లు 30శాతం నుంచి 50శాతం వరకు పెరిగాయి. మన మార్కెట్లలోకి క్రమంగా ఉల్లి సరఫరా తగ్గు తోంది. పూర్తిగా వర్షాకాలం రాక ముందే ఉల్లిపాయలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, పెరుగుతున్న ఉల్లి ధరలకు కళ్లెం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మన దేశంలో ఉల్లికి అతి ప్రధాన మార్కెట్ మహారాష్ట్రలోని నాసిక్‌లోని లాసల్‌గావ్ మండి. ఈ మార్కెట్‌లో ఉల్లి సగటు టోకు ధర గణనీయంగా పెరిగింది. సోమవారం ఇక్కడ హోల్‌సేల్ ధర కిలోకు సగటున 26 రూపాయలు పలికింది. గత నెల 25వ తేదీన ఈ రేటు కిలోకు సగటున 17 రూపాయలు గా మాత్రమే ఉంది. ఇప్పుడు, నాణ్యమైన ఉల్లి ధరలు మహారాష్ట్రలోని చాలా హోల్‌సేల్ మార్కెట్‌లలో కిలోకు 30 రూపాయలు దాటాయి. అయితే ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో ఉల్లి ధరలు 50 రూపాయలుగా ఉంది. గత 15 రోజులుగా ఉల్లి ధరలు పెరగడానికి ప్రధాన కారణం డిమాండ్ - సప్లయ్ మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండడం. ఈ నెల ప్రారంభం నుంచి మార్కెట్లలోకి వస్తున్న ఉల్లి పంట గత సీజన్లలో పండినదేగానీ, కొత్తది కాదు. ఉల్లి రైతులు, వ్యాపారులు పంటను ఇప్పటి వరకు నిల్వ చేసి, ఇప్పుడు మార్కెట్లలోకి తీసుకువస్తున్నారు. 2023-24 రబీ సీజన్‌లో దిగుబడి తగ్గవచ్చని, దీనివల్ల ఉల్లి రేట్లు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉల్లి పంటపై ఎగుమతి సుంకాన్ని త్వరలోనే తొలగిస్తుందని రైతులు, వ్యాపారులు ఆశిస్తున్నారు. ఈ అంచనా ఆధారంగా స్టాకిస్టులు ఉల్లిపాయలను భారీగా నిల్వ చేస్తున్నారు. ఎగుమతి సుంకాన్ని తొలగించిన తర్వాత ఉల్లి ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారు. ప్రస్తుతం, ఉల్లి ఎగుమతిపై 40 శాతం ఎగుమతి సుంకం అమల్లో ఉంది. దీని కారణంగా ఉల్లి ఎగుమతుల్లో వేగం నెమ్మదిగా ఉంది. మహారాష్ట్ర నుంచి వచ్చే ఉల్లికి డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉందని వ్యాపారులు అంటున్నారు. కర్నూలులో పంట దగుబడులు తగ్గడం కూడా ఓ కారణంగాచూడాలి. మొత్తంగా మార్కెట్లో కృత్రిమ కొరతను అడ్డుకుంటే తప్ప ధరలు దిగిరావు.

# మోడీ కేబినేట్‌లో వారసులు.. ధనవంతులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
కాంగ్రెస్‌ది వారసత్వ పార్టీ అంలూ విమర్శించిన ప్రధాని మోడీకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గట్టి కౌటర్ ఇచ్చారు. మోడీ మంత్రివర్గం అంతా పరివార్ మండల్ అంటూ విమర్శలు చేశారు. అందులో ఉన్నవారంతా వారసులేనని అన్నారు. ఈ క్రమంలో ఆయన పలువురి పేర్లను కూడా ప్రకటించారు. ఇదిలావుంటే ప్రధాని మోడీ కొత్త మంత్రివర్గంలోని 71 మంది మంత్రుల్లో 70 మంది కోటీశ్వరులే ఉన్నట్లు తేలింది. 71 మంది మంత్రుల సగటు ఆస్తులు రూ.107.94 కోట్లు. ఆరుగురు మంత్రులకు రూ.100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు తమ ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల వాచ్ డాగ్ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) వెల్లడించింది. కొత్త మంత్రివర్గంలో బిజెపి నుండి 61 మంది, ఎన్‌డిఎ మిత్రపక్షాల నుండి 11 మంది ఉన్నారు. 72 మంది మంత్రుల్లో 43 మంది మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఎంపిలుగా ఎన్నికయ్యారు. 39 మంది గతంలో కేంద్ర మంత్రులుగా పనిచేశారు. మోడీ మంత్రివర్గంలో అత్యంత ధనిక మంత్రిగా, టిడిపి నుంచి లోక్‌సభకు ఎన్నికైన పెమ్మసాని చంద్రశేఖర్ నిలిచారు. ఆయనను గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖకు సహాయ మంత్రిగా నియమించారు. ఆ తరువాత స్థానంలో జ్యోతిరాదిత్య సింధియా ఉన్నారు. ఆయన కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగా ఉన్నారు. మూడో స్థానంలో ఉన్న హెచ్‌డి కుమారస్వామి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రిగా నియమితులయ్యారు. అశ్వని వైష్ణవ్ రైల్వే, ఐ అండ్ బి, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రిగా ఉన్నారు. ఐదో స్థానంలో ఉన్న పియుష్ గోయల్ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందు దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఈ మంత్రుల ఆస్తులను ఎడిఆర్ లెక్కించింది. 71 మంది కేంద్ర మంత్రుల్లో 47 మంది కొత్తవారు కాగా, వారి వయస్సు 51-71 మధ్య ఉంది. 11 మంది ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించగా, 57 మంది గ్రాడ్యుయేట్, ఆపైన చదివారు. ∻÷కేంద్ర మంత్రివర్గంలో 28 (39 శాతం) మంది మంత్రులు తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. వారు హత్యాయత్నాలు, కిడ్నాప్, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని తమ అఫిడవిట్‌లలో పేర్కొన్నారు. వీరిలో 19 మంది మంత్రులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని ఎడిఆర్ విశ్లేషించింది. తమపై హత్యాయత్నం కేసులు ఉన్నట్లు ప్రకటించిన మంత్రుల్లో పశ్చిమ బెంగాల్‌కు చెందిన శంతను ఠాకూర్, సుకాంత మజుందార్ ఉన్నారు. మొత్తంగా వారసులు, దనవంతులు, క్రిమినల్ బ్యాక్ గ్రౌంట్ ఉన్నవారు కూడా అధికంగానే ఉన్నారు.

# నగరంలో వర్షాలతో జాగ్రత్త

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ ప్రకటించింది . పలు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఈ రోజు నుంచి మూన్ సున్ సీజన్ ప్రారంభం కానుంది. కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో గురువారం కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్?, జయశంకర్ భూపా లపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్?, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్గాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండు రోజులు గాలుల వేగం 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఉంటుందని పేర్కొంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉంటుందని అప్రమత్తం చేసింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్?కు అంతరాయం కలిగే అవకాశం ఉందని సూచించింది.

# ప్రభుత్వం జిహెచ్ఎంసీకి అన్ని విధాల అండగా ఉంటుంది

**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్ నగర ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని విధాల పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి ఆయా శాఖల ఉన్నతాధికారులకు సూచించారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో, కమిషనర్ ఆమ్రపాలి కాటా తో కలిసి జిహెచ్ఎంసి మాన్ సూన్ ప్రిపరేషన్ యాక్షన్ ప్లాన్, శానిటేషన్, వెటర్నరీ, ఫుడ్ సేఫ్టీ, నాలా, యు బి డీ, బక్రీద్ ఏర్పాట్లు, తదితర అంశాలపై, సమీక్షించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఇన్చార్జి కమిషనర్ ఆమ్రపాలి జిహెచ్ఎంసి పరిధిలో మాన్సూన్ ప్రిపరేషన్ యాక్షన్ ప్లాన్ ను మంత్రికి వివరించారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత శాఖల అధికారులు, జోనల్ కమిషనర్ లతో సమీక్షించామని, ముందస్తు ఆయా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఆయా విభాగాల అధికారులు మాన్సూన్ సంసిద్ధత ప్రణాళికపై,చేపట్టిన చర్యల గురించి మంత్రికి వివరించారు. వర్షాకాలానికి ముందస్తుగా స్టార్మ్ వాటర్ నాలాలలో పూడికతీత తీయడంతో పాటు వాటర్ లాగింగ్ పాయింట్స్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని, జిహెచ్ఎంసి పరిధిలో 141 మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ గుర్తించామని, సమస్య పరిష్కారానికి పనులు చేపట్టామని తెలిపారు.అధిక వర్షాలు, వరదల నివారణ ముందస్తు చర్యలలో భాగంగా ప్రమాదాలు నాలాల వద్ద ప్రికాషన్స్ బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, మొబైల్ ఎమర్జెన్సీ టీమ్స్ ను ఏర్పాటు చేసి 24 గంటలు అప్రమత్తతతో పనిచేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వల్నరబుల్ నాలా ప్రమాదాలు జరగకుండా నాలా అడిట్ చర్యలు తీసుకోవడం జరిగిందని , ఒక్కొక్క ఏరియా కు ఇంచార్జ్ ఆఫీసర్లుగా 203 మంది అధికారులకు నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి లోని 12 లొకేషన్స్ లో వాటర్ స్టాగ్నేషన్ క్లియర్ చేయడం కోసం సంపుల నిర్మాణానికి ప్రతిపాదించినట్లు వివరించారు.

పురాతన భవనాలు, కాంపౌండ్ వాల్స్ గుర్తించి కూల్చివేయడం, ఖాళీ చేయించడం, రిపేర్ చేయడంతో పాటు సీజ్ చేస్తున్నామని, సెల్లార్స్ కూడా గుర్తించి లేబర్ క్యాంప్స్ ఉంటే ఖాళీ చేయిస్తున్నామని, సెల్లార్ తవ్వడం ఈ సీజన్ లో బ్యాన్ చేశామని మంత్రికి సంబంధిత అధికారులు వివరించారు. డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్లను, డియఫ్ఆర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ముందస్తు సమాచారం ప్రజలకు ఇస్తున్నట్లు చెప్పారు. మ్యాన్ హోల్స్ వద్ద అన్ని విధాల సేఫ్టీ చర్యలు తీసుకుంటున్నామని, రౌండ్ ది క్లాక్ సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఏలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా, వర్షాకాలంలో ఎలాంటి ప్రకృతి విపత్తులు వచ్చినా ఎదుర్కొనేలా అవసరమైన అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నామని విద్యుత్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రకృతి విపత్తులు, వర్షాలు వరదల వల్ల ఏ ఒక్క ప్రాణ నష్టం జరగకుండా ఆయా అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం జిహెచ్ఎంసి కి అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందరం కలిసి పరిష్కరిద్దామన్నారు. పార్టీలకతీతంగా కార్పోరేటర్ల శాసన సభ్యులు అందరూ కలిసి రాజకీయాలకతీతంగా వర్షాలు పడినప్పుడు అస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూద్దామని అన్నారు. నాలాల్లో డి-సిల్టింగ్ ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని, ప్రజలు కూడా నాలాలో వ్యర్థాలు వేయవద్దని, ప్రవాహం సాఫీగా వెళ్లేలా చూడాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుక్కలతో నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలని, క్షేత్ర పరిధిలో పర్యవేక్షించాలన్నారు. రెస్టారెంట్లు, హోటలలో నాణ్యమైన, హైజనిక్ ఫుడ్ అందించేలా చూడాలని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ కి సంబంధించి ప్రతి జోన్ కు ఒక వాహనం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సంవత్సరం వన మహోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా ప్రజలకు అవసరమైన, జామ, కారివేపాకు తో పాటు అడిగిన మొక్కలను ఇవ్వాలని సూచించారు. పబ్లిక్ గ్రీవెన్స్ కు సంబంధించినవి డిస్పో చేయాలని, లే క్స్ ప్రొటెక్షన్ పై దృష్టి సారించాలని, లేక్స్ డెవలప్మెంట్స్ సిఎస్ఆర్ కింద చేపట్టాలని, కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు అందించేలా చూడాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ లకు ఫెన్సింగ్ వేయాలన్నారు. చికెన్ పేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా జిహెచ్ఎంసి ఆదాయం పెంపొందించుకోవడానికి ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పురాతన భవనాలు, నివాసయోగ్యం లేని భవనాలు గుర్తించి కూల్చివేయాలని సూచించారు. డివిజన్ స్థాయిలో స్లమ్ ఏరియాలలో తిరిగి అక్కడికక్కడే సమస్య పరిష్కరించేలా ప్రణాళిక చేయాలని కోరారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆయా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... హైదరాబాద్ నగర అభివృద్ధి సహకరించాలని కోరారు మౌలిక సదుపాయాల కల్పన కు తోడ్పాటు అందించాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో ఈ ఎన్ సి జియా ఉద్దీన్, ఈవీడిఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఎస్.ఎన్.డి.పి సిఈ కోటేశ్వర రావు, సిఈ దేవానంద్, జోనల్ కమిషనర్లు, స్నేహ శబరిష్, అభిలాష అభినవ్, హేమంత్ సహదేవ్ రావు, రవి కిరణ్, వెంకన్న, అడిషనల్ కమిషనర్లు కే శ్రీవాత్సవ, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏ సి పి లు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి సెలవులు

➤మోగిన బడిగంటలు..తెరుచుకున్న స్కూళ్లు
➤మౌళిక వసతులకు 1100 కోట్లు కేటాయించామన్న మంత్రి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు బుధవారం తెరుచుకొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. ఇదిలావుంటే ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ 26వేల ప్రభుత్వ పాఠశాలలకు రూ. 11వందల కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత పదేళ్ళలో విద్య నిర్వీర్యం అయ్యిందని చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫాంలు పంపిణీ చేశామన్నారు. అలియా పాఠశాలకు గొప్ప చరిత్ర ఉందని 1872లో స్థాపించారని తెలిపారు. విద్యార్థులు ఆసక్తితో చదవడంతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. రాజకీయలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. మెగా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు పొన్నం ప్రభాకర్.

# ప్రజాస్వామ్యమే తెలుగుదేశం పునాది !

డెస్క్, నేటిధాత్రి :
భారతదేశం పునాదులే ప్రజాస్వామిక వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంత కాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్థానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయం తో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది.ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచింది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించారు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా..ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారం లో లేకున్నా పార్టీ మాత్రం చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. తమిళనాట అధికారంలో ఉన్న డిఎంకె కూడా అలాగే నిలిచింది. జయలలిత మరణం తరవాత అన్నాడిఎంకె ఇప్పుడు అంతర్థానం దశలో ఉంది. కర్నాకటలో జనతాదల్ యూ కూడా అదే దశలో ఉంది. తెలంగాణలో కూడా బిఆర్ఎస్ అదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలకు పట్టం కట్టారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని మొన్నటి ఎన్నికల్లో దూరం పెట్టారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో అప్రతిహతంగా అత్యధిక స్థానాలను సాధించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన బిజెపి, ఈసారి తగిన స్థానాలను దక్కించుకోవడంలో కూడా నిరంకుశ విధానాలు అవలంబించడమే అని నిర్మొహమాటంగా చెప్పుకోవాల్సిందే. ప్రజాస్వామ్య యుతంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా..అదే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపి కూడా అంతర్ధానదశకు చేరుకుంటుందని గుర్తించాలి. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా మొన్నటి ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు.ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడంలో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది.అందుకే పొత్తు కుదుర్చుకునే అవసరం ఇప్పటివరకు రాకపోయినప్పటికీ, తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయక తప్పలేదు. దీంతో తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామా లు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వస్తున్న నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ ది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ భావజాలంతో 2018లో ఈ పార్టీ ఏర్పాటైంది. 2019 లో హర్యానా శాసన సభ ఎన్నికల్లో 10 స్థానాలను గెలుచుకోగా, ఈ ఏడాది మార్చి వరకు రాష్ట్రాన్ని పాలించిన బిజెపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండేది. 2019 ఎన్నికల్లోనూ ఇప్పుడు కూడా కనీసం ఒక్క ఎంపి సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. తమిళనాడులో తాను పోటీకి నిలబడిన మొత్తం 32 స్థానాలను కోల్పోయింది. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. అసెంబ్లీలో ఉన్న 39 సీట్లకు ఓ సీటును ఉప ఎన్నికల్లో పోయింది. 38 మందిలో ముగ్గురు పోను 35మంది ఎమ్మెల్యేలు ఉంటారో, జెండా ఎగరేస్తారో తెలియని పరిస్థితి. ఇదంతా పార్టీలో ప్రజలకు భాగస్వామ్యం లేకపోవడం వల్లనే అని గుర్తించాలి. ఇలాంటి పార్టీలు అంతర్థానం కాక తప్పదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది.

# డిగ్రీలో ప్రవేశాలకు దోస్త్ కౌన్సెలింగ్ గడువు పొడిగింపు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
డిగ్రీలో ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ కౌన్సెలింగ్ గడువును పొడిగించారు. దోస్త్ ఫస్ట్ ఫేజ్‌లో సీట్లు పొందిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు పెంచారు. రెండో విడత రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల నమోదుకు కూడా గడువు పొడిగించారు. తొలి విడత సెల్ఫ్ రిపోర్టింగ్ గడువును జూన్ 12 నుంచి 15వ తేదీ వరకు, రెండో విడత రిజిస్ట్రేషన్ గడువును జూన్ 13 నుంచి 15వ తేదీ వరకు పొడిగించారు. దోస్త్ ఫేజ్-2 వెబ్ ఆప్షన్ల నమోదు గడువు జూన్ 14 నుంచి 15కు పెంచారు.



# మోగిన బడిగంట,

## విద్యార్థులే కాదు టీచర్లు కూడా డుమ్మా?

♦పలిమెల మండలంలో కనిపించని పాఠశాల ప్రారంభ సందడి.
♦మండలంలో పలుచోట్ల ప్రారంభానికి నోచుకోని పాఠశాలలు.?
♦అనేక పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మత్తు పనులు.
♦ఉమ్మడి మండలంలో నామమాత్రంగా బడిబాట, కొత్త అడ్మిషన్లది ఊసెలేదు.
♦పాఠశాల ప్రారంభం ఆనందపడాల్సిన రోజు నిర్వీర్యంగా పాఠశాలలు.
♦స్వయం సేవక సంఘాల పని శభాష్, సమయానికి ముందే యూనిఫామ్ లు రెడీ, 15 పాఠశాలలకు యూనిఫాంలో పంపి.
♦బదిలీల ప్రక్రియ ప్రారంభం కావడంతో మరిన్ని తిప్పలు.
♦ప్రభుత్వ పాఠశాలలు దీనస్థితికి కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే, నేటి పరిస్థితులే సాక్ష్యం.





**మహాదేవపూర్, నేటిధాత్రి:**

ప్రభుత్వ పాఠశాల తోపాటు ప్రైవేట్ పాఠశాల ప్రారంభానికి బడిగంట మోగింది, కానీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం పాఠశాలల పరిస్థితులు ఇక్కడ వేసిన గొంగడి అక్కడే, మహదేవ్పూర్ మండలంలో 41 ప్రభుత్వ ప్రైమరీ ఉన్నత పాఠశాలలు ఉండగా ప్రారంభ దినోత్సవం రోజు మాత్రం ఇక్కడ కూడా విద్యార్థులతో పాఠశాల విద్య పండుగ వాతావరణాన్ని కనపరచలేకపోయింది. పాలిమేల మండల విషయానికి వస్తే అటవీ ప్రాంతం కావడంతో పలు పాఠశాలలు విద్యార్థులు లేక మూగబోవడమే కాకుండా మహాదేవపూర్ పలిమెల మండలాల్లోని పలు పాఠశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా దుమ్మా కొట్టడం జరిగిందని సమాచారం. మండలంలో ప్రైవేటు పాఠశాలలు మాత్రం విద్యార్థుల పట్ల అనేక శ్రద్ధ వహిస్తూ సుమారు గత నెల నుండి ఇంటింటా ప్రచారాలు నిర్వహించి కొత్త విద్యార్థుల సేకరణలో నిమగ్నం కావడం జరిగింది. కానీ బడిబాట కార్యక్రమం విషయానికొస్తే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నామమాత్రంగా బడిబాట నిర్వహించి సమయాన్ని పాటిస్తూ కేవలం పని దినంలోనే బడిబాటకు ప్రాధాన్యత ఇస్తూ అక్కడక్కడ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఉమ్మడి మండలంలోని పలిమెల అటవీ ప్రాంతం కావడంతో బడిబాటకు సంబంధించిన కార్యక్రమం చేపట్టడం జరిగిందా అనేది ఇప్పటివరకు గ్రామాల్లో ప్రజల వద్ద అయితే ఇలాంటి సమాధానం లేదు, బడిబాట అని అడుగుతే అదేమిటి అని ప్రశ్నించే పరిస్థితి పలిమెల మండల ప్రజల్లో రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. విద్యాధికారులు మారుమూల ప్రాంతాల పాఠశాలలకు సంబంధించి విద్యార్థులకు విద్య అందించే విషయం, పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించి దృష్టి సాధించకపోవడం, ప్రత్యేకంగా ఉపాధ్యాయులు స్థానికంగా ఉండకుండా, పట్టణాల నుండి రాకపోకలు నిర్వహించడం లాంటి అనేక వ్యవహారాలు మారుమూల ప్రాంతాల పేద విద్యార్థులకు విద్య నుండి దూరం చేయడం జరుగుతుందని స్పష్టంగా కనబడుతుంది.

పాఠశాల ప్రారంభం అంటే సరస్వతీ తల్లికి స్వాగతం పలకడం అని అనేక ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు స్వాగతం సరస్వతీ తల్లి ఆశీర్వాదం లాంటి కార్యక్రమాలను ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు కూడా చేపట్టడం జరుగుతుంది. కానీ మహదేవ్పూర్ ఉమ్మడి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సరస్వతీ తల్లి విద్యపై ఇలాంటి శ్రద్ధ లేనట్టుగా కనపడుతుంది అని చెప్పడానికి అనేక సాక్షాలు నేడు తెరపైకి రావడం జరిగింది. ఈ పాఠశాలలో చూసిన ఐదు నుండి 10 విద్యార్థులు పాఠశాల ప్రారంభం రోజు హాజరు కావడం, ఉపాధ్యాయులు కొత్త విద్యార్థుల వేటకు సంబంధించి ప్రణాళిక చేయడం లాంటివి కాకుండా, తమ ఇండ్లకు ఎలా చేరుతాము అని శ్రద్ధ ఎక్కువగా కనబడడం ఉపాధ్యాయులంతా తమ సెల్ ఫోన్లలో బిజీగా ఉండి ఒకరికొకరు పాఠశాల ప్రారంభ దినోత్సవం ఎలా ఉంది అని చెప్పుకోవడంలో నిమగ్నం కావడం గమనార్హం.

పాఠశాల ప్రారంభం అంటే విద్యార్థులతో కలకలలాడి పాఠశాలలు ముస్తాబై ఉపాధ్యాయులు నూతన వస్త్రాలు ధరించి సరస్వతీ తల్లికి స్వాగతం పలికే రోజు పాఠశాలలు ఎంతో ఆనంద ఉత్సాహాలతో సందడి వాతావరణాన్ని నెలకొల్పే రోజు, కానీ ఉమ్మడి మండలంలో ఏ పాఠశాల చూసిన కనీసం పాఠశాలను శుభ్రపరచి ఉన్న పరిస్థితులు కూడా లేకపోవడం, పాఠశాల ప్రారంభం రోజు మోగిన బడిగంట గ్రామాల్లో ఆ గంట చప్పుడు ఒక ఆనందాన్ని కలిగించిందే, తప్ప విద్యార్థుల జీవితాలకు పురుడు పోసే ఆ పాఠశాల నిర్వీర్యంగా దర్శనం ఇవ్వడంతో అనేక అనుమానాలు దారి తీయగా తప్పలేదు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే పాఠశాలలు దీనస్థితికి వెళ్లిపోవడానికి కారణం అని చెప్పడానికి నేడు ఉమ్మడి మండలంలో పాఠశాలల ప్రారంభ దినోత్సవమే సాక్ష్యం అని చెప్పడానికి సందేహం లేదు.

మండలంలోని అనేక పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల మరమ్మత్తు పనులకు సంబంధించి అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన పనులు నేటికీ అసంపూర్తిగా ఉండి విద్యార్థులు పాఠశాలలకు వచ్చినప్పటికీ కూడా మరమ్మత్తు పనుల దృశ్య పలు పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కూడా కలగక తప్పలేదు. మరమ్మత్తు పనులు చేపడుతున్న పాఠశాలలో విద్యార్థులకు మంచినీరు, విద్యుత్ ,మరుగుదొడ్ల, విషయంలో ఇబ్బందులు పడక తప్పలేదు. ప్రభుత్వం విద్యార్థులకు సాధ్యమైనంత త్వరగా పాఠశాలలు ప్రారంభానికి ముందే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించినప్పటికీ కూడా అధికారుల నిర్లక్ష్యం, మరమ్మత్తు పనులు నేటికీ పూర్తి కాకపోవడం మరికొన్ని రోజులు కూడా మరమ్మత్తు పనులు కొనసాగే పరిస్థితి ఉండడంతో, పాఠశాలల్లో విద్యార్థుల రాక సంతోషానికి బదులు నిరాశను కలిగించింది అని అనక తప్పదం లేదు.

ప్రైవేట్ పాఠశాలలు కొత్త అడ్మిషన్ల కొరకు అనేక తిప్పలు పడుతుంటే, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం ఏది ఏమైనా తమకు జీతం వస్తుంది, తమ ఉద్యోగానికి ఢోకాలేదని సమయపాలనను పాటిస్తూ, కేవలం వర్కింగ్ అవర్స్ లోనే బడిబాట అని, నామమాత్రంగా కార్యక్రమాన్ని చేపట్టి రెండు శాతం విద్యార్థులను కూడా నూతన అడ్మిషన్లుగా చేర్చకపోవడం, ఉపాధ్యాయుల పాఠశాలలపై ఎంత శ్రద్ధ ఉంది అనేది దీన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది. ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులకు సంబంధించి ప్రైమరీ నుండి మొదలుకొని పదవ తరగతి వరకు, అనేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల విద్యా బోధన, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, లాంటి సదుపాయాలు తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చి విద్యార్థులకు పాఠశాలలో చేర్పించే ప్రయత్నాలు చేయకపోవడం, నేడు ప్రభుత్వ పాఠశాలలో నూతన అడ్మిషన్లకు ఊసే లేకుండా పోయింది. పాఠశాల ప్రారంభ రోజు ఉపాధ్యాయుల బదిలీ గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు వేరే చోట్ల బదిలీ కావడం కొత్త ఉపాధ్యాయులు పాఠశాలల్లో రావడం, బడిబాట కొత్త అడ్మిషన్లకు బదిలీల ప్రక్రియ తో ఇబ్బందులు తీసుకురావడం జరిగింది.

ఉమ్మడి మండలంలో ప్రభుత్వ పాఠశాలల పురోగతికి సంబంధించి అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలు రోజురోజుకు విద్యార్థులు లేక మూసివేసి పరిస్థితికి తీసుకురావడానికి ప్రధాన కారణం ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోవడం, పాఠశాలకు నియమించబడిన ఉపాధ్యాయులు స్థానికంగా ఉండకుండా అటెండర్ లతో పాఠశాలలు కొనసాగించడం కనీస మౌలిక వసతులకు పాఠశాలలు నోచుకోకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలకు ప్రజల్లో నమ్మకం లేకపోవడం, కనీస విద్యార్థుల సంఖ్య కూడా పాఠశాలలో లేకపోవడం ప్రధాన కారణం. మరోవైపు విద్య అధికారులు పాఠశాల వ్యవహారాలకు సంబంధించి అధికారుల పర్యవేక్షణ ఉపాధ్యాయుల విధులపై శ్రద్ధ కనబరచకపోవడం కూడా ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు గల ప్రధాన కారణాలను కూడా చెప్పవచ్చు.

పాఠశాలల ప్రారంభం రోజు విద్యార్థులకు పాఠశాలల నుండి ఆనందం కలగకుండా తమకు యూనిఫామ్ మాత్రం వచ్చిందని ఆనందపడే సందర్భాన్ని స్వయం సహాయక సంఘాలు విద్యార్థుల కళ్ళల్లో ఆనందాన్ని నింపాయని చెప్పవచ్చు. ప్రారంభానికి ముందే మండల స్వయంసేవక సంఘం ఆధ్వర్యంలో 15 పాఠశాల విద్యార్థులకు సరిపడే యూనిఫాములను నాణ్యత లోపాలు లేకుండా తయారుచేసి అందించి శభాష్ అనిపించుకున్నారు .

ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు పాఠశాల ప్రారంభానికి ముందే ఉచిత యూనిఫామ్ ప్రభుత్వం అందిస్తున్న క్రమంలో, అధికారులు మొదటి దశ యూనిఫామ్ ప్రతి విద్యార్థికి రెండు యూనిఫామ్ లు ఇవ్వాల్సినప్పటికీ ఒకే యూనిఫామ్ కు సరిపడే బట్టలు ఇవ్వడంతో 2379 యూనిఫామ్ లను తయారుచేసి స్వయంసేవక సంఘాలు అందించడం జరిగింది. పాఠశాల ప్రారంభం రోజు ఉమ్మడి మండలమంతా సరస్వతీ తల్లికి స్వాగతం పలకడంలో విఫలం కావడం జరిగిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు కానీ, పేద విద్యార్థులకు సరస్వతీ తల్లి ఆశీర్వాదం అందించడంలో పాఠశాలలు రాబోయే రోజుల్లో ఎంతవరకు సఫలీకృతులు అవుతారు అనేది చూడాల్సిందే.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మకమైన విద్య

▸▸ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్.




**మరిపెడ, నేటిదాత్రి:**

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండలం సీతరాంపురం పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అంచలంచలుగా ఎదిగి ఉన్నతమైన స్థానంలో ఉన్న వారు చాలామంది ఉన్నారు అన్నారు అందులో మీరు కూడా ఒకరు కావాలని కోరుకుంటున్నా అన్నారు, ఒకటో తరగతి నుంచే ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు లాంటి సౌకర్యాలను కల్పించామన్నారు. అంతేగాక ఆకర్షణీయమైన తరగతి గదులను తీర్చిదిద్దామని తెలిపారు. విద్యార్థులకు విశాలమైన ఆటస్థలాల, తాగేందుకు మంచి నీరు, మరుగుదొడ్లు లాంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించామని తెలిపారు. అందుకే ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ అనితాదేవి,ఎంపీడీవో రేవతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు సునీల్ కుమార్, వెంకటేశ్వర్లు, మోహన్, మంగిలాల్, సి ఆర్ పి జానకి రాములు తదితరులు పాల్గొన్నారు

## స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరు స్నేహితులు మృతి

**అనకాపల్లి జిల్లా, నేటిధాత్రి:**



అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో స్నానానికి వెళ్లిన ఇద్దరు స్నేహితులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి దుర్మరణం చెందారు. విశాఖ జిల్లా గాజువాకకు చెందిన బంగారి జగన్(18), దిమిలికి చెందిన శ్రీను(18) అనే ఇద్దరు మంచి మిత్రులు. ఇద్దరు బుధవారం ఎలమంచిలి తెరువుపల్లి సమీపంలో ఉన్న మైనర్ శారదా నది(%=అజవతీ%) కి స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు శ్రీను గోతిలో పడి మునిగిపోగా అతడిని కాపాడడానికి జగన్ ప్రయత్నించగా అతడు కూడా గోతిలో జారి పడిపోయాడు. వీరిని గుర్తించిన స్థానికులు ఇద్దరినీ రక్షించే ప్రయత్నం చేశారు. అప్పటికే శ్రీను కోల్పోగా, కొన ఊపిరితో ఉన్న జగన్‌ను ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జగన్ మృతి చెందడంతో ఇరువురి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి . పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

## మహాకవి డాక్టర్ సినారె వర్ధంతి

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**



జ్ఞానపీఠ అవార్డు గ్రహీత మహాకవి డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి అనేక సినీగీతాలు, గజల్స్, కావ్యాలు రాసి మొట్టమొదటిసారిగా జ్ఞానపీఠ అవార్డును అందుకున్న మన ప్రాంత వాసి అని అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు జూకంటి జగన్నాథం అన్నారు. సిరిసిల్లలోని గాంధీ చౌక్ వద్ద మహాకవి సి. నారాయణ రెడ్డి వర్ధంతిని రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు కవులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కవితాగానం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కవులు మాట్లాడారు సినారే సాహితివినీలా కాశంలో ఒక వెలుగు వెలిగిన మహాకవి అని, హనుమాజీపేటలో జన్మించి సిరిసిల్లను తన కలం ద్వారా శిఖరాగ్రస్థాయికి తీసుకువెళ్లారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఎలగొండ రవి, ఆడెపులక్ష్మణ్, కోడం నారాయణ,దూడం గణేష్, వెంగల లక్ష్మణ్, అంకారపు రవి, మార్కండేయులు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**



భారత కమ్యూనిస్టు పార్టీ మారుస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14.15 తేదీలలో జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాము. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లా నాలుమూలన నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ రాజకీయ శిక్షణ తరగతులకు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారు. రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదానికి జిల్లా ప్రజానికము హార్దిక ఆర్థిక సహకారాన్ని అందించాలని సిపిఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో సమగ్ర మాస్టర్ రూపొందించాలని,ఈ రెండు రోజుల పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతుల్లో కేడర్ను ఉత్తేజపరిచి శిక్షణ ఇచ్చి రాబోయే భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తాము. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు రమేషు, శేఖర్, మహేందర్, గోమాతతదితరులు పాల్గొన్నారు.

## ఎల్. ఓ. సి అందజేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**గొల్లపల్లి, నేటిధాత్రి:**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శంకర్రావుపేట గ్రామానికి చెందిన గోలి బాలకిషన్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకున్నాడు. వైద్య ఖర్చులకోసం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి విషయం తెలుపగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఒక లక్ష 65 వేల ఎల్ ఓ సి ని బాలకిషన్ తండ్రి గోలి రాజేందర్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరసాని రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, దర్ర మహేష్, వెంకటేష్, సుద్దాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 14 తేదీన గణపురం అంగడి తై బజారు వేలం నిర్వహణ




**గణపురం, నేటిధాత్రి:**గణపురం మండల కేంద్రంలో ఈనెల 14వ తేదీన శుక్రవారం రోజున గణపురం మేజర్ గ్రామపంచాయతీ అంగడి తైబజార్ 2024 25 సంవత్సరానికి గాను వేలాన్ని వేయడం జరుగుతుందని గణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి విజేందర్ తెలిపారు ఆసక్తి కలిగిన వ్యక్తులు ఎవరైనా ఇట్టి వేలం పాటలో పాల్గొనవచ్చని ఇందు కొరకు రెండు లక్షల రూపాయలు బ్యాంకులో డిడి గా తీసి అందజేయవలసి ఉంటుందని వారు తెలిపారు

## గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

▸▸ ఏఐఎస్ఎఫ్ఎస్ ఆధ్వర్యంలోనర్సంపేట ఆర్డిఓకు వినతిపత్రం

**నర్సంపేట, నేటిధాత్రి:**



నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజులదోపిడీని అరికట్టి గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ఎస్ ఆధ్వర్యంలోనర్సంపేట ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ప్రజా సంఘాల నాయకులు జిల్లా కార్యదర్శి. జన్ను రమేష్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి. మార్త నాగరాజు , యువజన సంఘం డివిజన్ నాయకులు.కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్ , పుస్తకాలు పాఠశాలలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు వారిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కొత్తకొండ అంజిత్,వంశీ,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.





## ఐఫోన్‌లోనూ చాట్‌జీపీటీ ఓపెన్ ఏఐతో యాపిల్ ఒప్పందం

**న్యూయార్క్, నేటిధాత్రి:**
ఈ ఏడాది చివరి నాటికి ఐఫోన్‌లలో చాట్‌జీపీటీని అందుబాటులోకి తీసుకురానున్నట్టు యాపిల్ సంస్థ ప్రకటించింది. ఇందుకుగానూ ఓపెన్‌ఏఐ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు సోమవారం జరిగిన వరల్డ్ వైడ్ డెవెలపర్స్ కాన్ఫరెన్స్‌లో వెల్లడించింది. చాట్‌జీపీటీ తర్వాత మరిన్ని ఏఐ ఫీచర్లను కూడా తీసుకురానున్నట్టు తెలిపింది. చాట్‌జీపీటీని ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలిపింది. ఐఓఎస్18లో కాల్ రికార్డింగ్, ట్రాన్స్‌క్రైబ్ ఆప్షన్లు తేనున్నట్టు తెలిపింది. యూజర్లు ఇక కాల్స్‌ను రికార్డు చేయవచ్చని, కాల్ రికార్డు అవుతున్నట్టు అవతలి వారికి నోటిఫికేషన్ వెళ్తుందని తెలిపింది. ట్రాన్స్‌క్రైబ్ ఆప్షన్ ద్వారా కాల్‌లో మాట్లాడింది టెక్స్ట్ రూపంలోకి కూడా వస్తుందని పేర్కొన్నది. యాపిల్ వాయిస్ అసిస్టెంట్ 'సిరి'ని కూడా ఏఐ టెక్నాలజీతో పూర్తిగా పునరుద్ధరించనున్నట్టు వెల్లడించింది.

### యాపిల్ గాడ్జెట్లను నిషేధిస్తాం: మస్క్

చాట్‌జీపీటీ కోసం ఓపెన్‌ఏఐతో యాపిల్ జట్టుకట్టడాన్ని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ తప్పుబట్టారు. ఇది భద్రతా ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఆపరేటింగ్ సిస్టమ్ స్థాయిలో చాట్‌జీపీటీని అనుసంధానం చేస్తే తమ సంస్థల్లో యాపిల్ గాడ్జెట్లను నిషేధిస్తామని హెచ్చరించారు.




## 24 నుంచి లోక్‌సభ..
## 27 నుంచి రాజ్యసభ సమావేశాలు

**డేస్క్, నేటిధాత్రి:** కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మోదీ 3.0 కేబినెట్‌లో 71 మంది ఎంపీలకు మంత్రులుగా అవకాశం దక్కింది. వీరంతా తమ బాధ్యతలను కూడా స్వీకరించారు. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్ ను ఎన్నుకోవాల్సి ఉంది. దీంతో ఇప్పుడు స్పీకర్ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు పిలుపునిచ్చింది. జూన్ 24వ తేదీ నుంచి జులై 3 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజుజు బుధవారం ప్రకటించారు. 18వ లోక్‌సభ మొదటి సెషన్‌ను జూన్ 24 నుంచి జులై 3వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణం, స్పీకర్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఇక రాజ్యసభ జూన్ 27వ తేదీ నుంచి మొదలై జులై 3 వరకూ కొనసాగనున్నట్లు ప్రకటించారు. జూన్ 27 ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఈ ప్రసంగంలో రానున్న ఐదేళ్లలో ప్రభుత్వం చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వెల్లడించనున్నట్లు తెలిసింది. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత ప్రధాని మోదీ తన మంత్రి మండలిని పార్లమెంట్‌కు పరిచయం చేయనున్నట్లు కిరెణ్ రిజుజు తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇవ్వనున్నారు. ఈ చర్చలో వివిధ అంశాలపై ఎన్డీయే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్ష పార్టీ నేతలు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

### స్పీకర్ ఎన్నికపై ఆసక్తి

మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న టీడీపీ, జేడీయూ లోక్‌సభ స్పీకర్ పదవి ఆశిస్తున్నట్లు సమాచారం. సభాపతి పదవి తమకు ఇవ్వాలని అధికార బీజేపీ మిత్ర పక్షాలైన టీడీపీ, జేడీయూ పట్టుబడుతున్నాయి. బీజేపీ ఎంపీ పురంధేశ్వరి, టీడీపీ ఎంపీ హరీశ్ మాథుర్ స్పీకర్ రేసులో ఉన్నట్టు వార్తలొస్తున్నాయి. అయితే, ఇదే సమయంలో రాజస్థాన్ కోటా నుంచి లోక్‌సభకు ఎన్నికైన ప్రస్తుత స్పీకర్ ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలూ ఉన్నాయి. దీంతో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## కువైట్‌లో ఘోర అగ్నిప్రమాదం
## 41 మంది సజీవ దహనం




### మృతుల్లో భారతీయులు

**డేస్క్, నేటిధాత్రి:** కువైట్ లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మంగాఫ్ నగరంలో కార్మికులు నివాసం ఉంటున్న ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 40 మందికిపైగా సజీవదహనం అయ్యారు. మృతుల్లో ఐదుగురు భారతీయులు ఉన్నట్లు కువైట్ మీడియా తెలిపింది. బుధవారం తెల్లవారుజామున కార్మికులు నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. అవి క్షణాల్లో పై అంతస్తు వరకూ వ్యాపించాయి. మంటలకు తోడు దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో అందులో నివసిస్తున్న వారు బయటకు వచ్చేందుకు ఆస్కారం లేకుండా పోయింది. ఇప్పటివరకూ 41 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. 'అగ్నిప్రమాదం సభవించిన భవనంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ఉంటున్నారు. ఘటన అనంతరం చాలా మందిని రక్షించాం. కానీ దురదృష్టవశాత్తూ మంటల ధాటికి పొగ పీల్చడం వల్ల చాలా మంది మరణించారు' అని సీనియర్ పోలీస్ కమాండర్ ఒకరు తెలిపారు. సుమారు 50 మందిని ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు సదరు కమాండర్ వెల్లడించారు.

## బ్లాంకెట్ ఫ్యాక్టరీలో ఎగిసిపడిన మంటలు

హరియాణలోని పానిపట్‌లో బుధవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని బ్లాంకెట్ ఫ్యాక్టరీలో మంటలు ఎగిసిపడటంతో అగ్నిమాపక యంత్రాలను రప్పించి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం అగ్నిప్రమాద ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగుచూస్తాయని అధికారులు పేర్కొన్నారు.



## కంపెనీ ఉద్యోగినులతో మస్క్ శృంగారం
## పిల్లలు కనాలని ఒకరిపై వత్తిడి

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలన్ మస్క్ తన కంపెనీలో పనిచేస్తున్న ఇద్దరు మహిళా ఉద్యోగినులతో శృంగారంలో పాల్గొన్నట్లు ఓ రిపోర్టు రిలీజైంది. అందులో ఒక మహిళ ఇంటర్న్ కాగా, మరో మహిళను పిల్లలు కనాలని వత్తిడి చేసినట్లు ఆ రిపోర్టులో తెలిపారు. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనికి సంబంధించిన ఓ కథనాన్ని రాసింది. మస్క్ తన వ్యవహార శైలితో స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీల్లో మహిళలకు వ్యతిరేక వాతావరణాన్ని సృష్టించినట్లు ఆ కథనంలో ఆరోపణలు చేశారు. ఇటీవల మస్క్‌పై వరుసగా రకరకాల ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఎల్ఎస్డీ, కొకైన్, ఎక్స్‌టసీ, మష్రూమ్స్, కీటమైన్ లాంటి మాదకద్రవ్యాలను వాడినట్లు మస్క్‌పై ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. కంపెనీలో వర్క్ ఎన్విరాన్మెంట్‌ను పాడు చేసినట్లు మస్క్‌పై గతంలో ఆరోపణలు చేశారు. మహిళా ఉద్యోగినులను వేధిస్తూ జోక్‌లు చేసేవారట. పురుషుల కన్నా మహిళా ఉద్యోగినులకు తక్కువ జీతం ఇచ్చేవారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే వాళ్లను ఉద్యోగాల నుంచి తొలగించేవాళ్లు. పని ప్రదేశంలో సెక్సిస్ట్ కల్చర్‌ను డెవలప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2013లో స్పేస్‌ఎక్స్ సంస్థను వీడిన ఓ మహిళ మస్క్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. తనతో శృంగారంలో పాల్గొని, పిల్లలను ప్రసవించాలని మస్క్ వత్తిడి చేసినట్లు ఓ మహిళ ఆరోపించింది. జనాభా సంక్షోభంతో ప్రపంచం ఇబ్బందిపడుతుందని, అధిక ఐక్యూ ఉన్న వ్యక్తులను ఎక్కువగా సృష్టించాలని మస్క్ చెప్పేవాడని ఆ మహిళ ఆరోపించింది. మస్క్‌కు ఇప్పటికే పది మంది పిల్లలు ఉన్నారు. మస్క్, ఆ మహిళ మధ్య జరిగిన సంభాషణకు చెందిన టెక్స్ట్‌ను ప్రచురించారు.



## యెమెన్ తీరంలో బోటు మునక
## 49 మంది దుర్మరణం.. 140 మంది గల్లంతు

డేస్క్, నేటిధాత్రి: యెమెన్ తీరంలో సోమాలియా, ఇథియోపియా నుంచి వచ్చిన వలసదారుల పడవ మునిగిపోయింది. ప్రమాదంలో 49 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 140 మంది గల్లంతయ్యారు. ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. సోమాలియా, ఇథియోపియాలకు చెందిన 260 మందితో ఇటీవల ఉత్తర సోమాలియా తీరం నుంచి బయలుదేరిన పడవ సోమవారం యెమెన్ దక్షిణ తీరంలో మునిగిపోయింది. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ మంగళవారం వెల్లడించింది. పడవమునిగిన సమాచారం అందిన వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకున్న యెమెన్ రెస్క్యూ టీమ్స్ 71 మందిని రక్షించాయి. 49 మృతదేహాలను వెలికితీశాయి. మరో 140 మంది గల్లంతయ్యారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు, 31 మంది మహిళలు ఉన్నారు.






# 75వ సినిమా మొదలైంది

రవితేజ 75వ సినిమా షూటింగ్ మంగళవారం పూజాకార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. శ్రీలీల ఇందులో కథానాయిక. సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ప్రొడక్షన్ నంబర్ 28'గా మొదలైన ఈ చిత్రం ద్వారా యువరచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ముహూర్తపు సన్నివేశానికి శ్రీలీల క్లాప్ కొట్టగా, భాను భోగవరపు దర్శకత్వం వహించారు. ఇందులో రవితేజ హాస్యంతో కూడిన మాస్ పాత్రలో కనిపించనున్నారని, వినోదంతో కూడిన పూర్తి మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనున్నదని చిత్రం బృందం వెల్లడించింది. బ్లాక్‌బాస్టర్ 'వాల్తేరు వీరయ్య'కు మాటలు రాసిన తాను, మరో బ్లాక్‌బాస్టర్ 'సామజ వరగమన'కు కథ, స్క్రీన్‌ప్లే రచయితగా పనిచేశానని, ప్రస్తుతం నందమూరి



బాలకృష్ణ నటిస్తున్న 'ఎన్బీకే 109'కు మాటలు రాస్తున్నానని, ఇంత తక్కువ సమయంలో రవితేజ సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ రావడం అదృష్టంగా ఫీలవుతున్నానని దర్శకుడు భాను భోగవరపు అన్నారు. వచ్చే సంక్రాంతికి విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, మాటలు: నందు సవిరిగాన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: నవీన్ నూలి.

# రజనీకాంత్ 'కూలీ'లో మలయాళ స్టార్ నటుడు.?

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ సౌత్ సూపర్ స్టార్ రజనీకాంత్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'కూలీ'. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఇక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఫహద్ ఫాసిల్ ఇప్పటికే రజినీకాంత్‌తో 'వేటగాడు' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీంతో వీరిద్దరి కాంబో 'కూలీ'లో మళ్లీ రిపీట్ అవ్వనుంది. ఇక లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన విక్రమ్ చిత్రంలో కూడా ఫహద్ ఫాసిల్ అండర్‌కవర్ ఏజెంట్‌గా నటించాడు. దీంతో కూలీలో కూడా మరో పవర్‌ఫుల్ రోల్‌లో అలరించబోతున్నట్లు తెలుస్తుంది.





# నా కెరీర్‌లో ప్రత్యేకం

కెరీర్ తొలినాళ్లలో తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా పేరు తెచ్చుకుంది పంజాబీ భామ రకుల్‌ప్రీత్‌సింగ్. గత కొంతకాలంగా తెలుగు ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్న ఆమె ప్రస్తుతం బాలీవుడ్‌లో రాణించేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. కమల్‌హాసన్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'భారతీయుడు-2' చిత్రంలో రకుల్‌ప్రీత్‌సింగ్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమని.. కమల్‌హాసన్, శంకర్ వంటి లెజెండ్స్‌తో పనిచేయడం మరచిపోలేని అనుభూతినిచ్చిందని రకుల్‌ప్రీత్‌సింగ్ పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'ఈ సినిమాలో నా పాత్ర రియల్‌లైఫ్‌కు దగ్గరగా ఉంటుంది. ఆత్మవిశ్వాసంతో జీవితాన్ని గడిపే ఆధునిక మహిళగా నా పాత్ర శక్తివంతంగా సాగుతుంది. ఇప్పటివరకు ఇలాంటి పాత్ర చేయలేదు. సినిమా విడుదల కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని చెప్పింది. 'భారతీయుడు-2' చిత్రం జూలై 12న ప్రేక్షకుల ముందుకురానుంది.




# సమంత మాలీవుడ్ డెబ్యూ.. స్టార్ హీరోతో ఎంట్రీ..!

చెన్నై సుందరి సమంత క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి తెలుగు, తమిళం, హిందీ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ కోట్లాదిమంది ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. గ్లామరస్ పాత్రలతోపాటు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌తో ఇంప్రెస్ చేసే సమంత ఇప్పటివరకు మాలీవుడ్‌లో ఒక్క సినిమా కూడా చేయలేదు. ఇప్పుడిక మలయాళ చిత్రపరిశ్రమలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ భామ మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి సినిమాతో ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం హోం బ్యానర్ మమ్ముట్టి కంపెనీ తెరకెక్కించనుంది. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో మమ్ముట్టి హీరోగా నటించనున్న చిత్రంతో సామ్ మాలీవుడ్ డెబ్యూ ఫైనల్ అయినట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. సామ్, మమ్ముట్టి ఇప్పటికే %×జూ ఖీఱఅఔశీతీజూ% యాడ్‌లో కనిపించారని తెలిసిందే. గతేడాది గుణశేఖర్ దర్శకత్వంలో నటించిన ఫీ మేల్ ఓరియెంటెడ్ మూవీ శాకుంతలం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయింది. ఇక శివనిర్వాణ దర్శకత్వంలో విజయ్ దేవరకొండతో కలిసి నటించిన ఖుషి మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది సమంత.




# మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఇక మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయడంతో రాజకీయ ప్రముఖులతో పాటు సినీ ప్రముఖులు జనసేనానికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే 'ఉస్తాద్ భగత్ సింగ్' టీమ్ కూడా పవన్‌కు శుభాకాంక్షలు తెలిపింది. పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలలో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి. ఈ సినిమాకు గబ్బర్ సింగ్ ఫేమ్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి పవన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ.. కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో సనాతన ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే%ొ% అంటూ రాసుకోచ్చారు.




# సందేశంతో 'రాజధాని రౌడీ'

యష్ కథానాయకుడిగా కె.వి.రాజు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రాజధాని రౌడీ'. సంతోష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సంతోష్ కుమార్ నిర్మించారు. ఈ నెల 14న విడుదలకానుంది. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'మాదక ద్రవ్యాలు, మద్యపానం బారినపడి నలుగురు యువకులు తమ జీవితాలను ఎలా నాశనం చేసుకున్నారనే సందేశాత్మక కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. యాక్షన్, వినోదాత్మక అంశాలతో ఈ సినిమా ఆకట్టుకుంటుంది. ప్రకాష్‌రాజ్ పోలీసాఫీసర్‌గా అద్భుతమైన నటనను ప్రదర్శించాడు. తెలుగు ప్రేక్షకులకు కూడా ఈ సినిమా నచ్చుతుంది' అన్నారు.







## క్రీడాధాత్రి

# నేడు భారత్, అమెరికా పోరు..

## దూకుడు మీదున్న ఇరు జట్లు

టీ20 ప్రపంచకప్‌లో భారత్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. తమ తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై ఘనమైన బోణీ కొట్టిన టీమ్ఇండియా..మలి మ్యాచ్‌లో దాయాది పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. తమ సుదీర్ఘ కలను సాకారం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న రోహిత్‌సేన..ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ముందుకు సాగుతున్నది. బుధవారం ఆతిథ్య అమెరికాతో న్యూయార్క్‌లో తలపడనుంది. భారత్ తరహాలోనే అమెరికా మంచి దూకుడు మీదుంది. కెనడా, పాకిస్థాన్‌పై విజయాలతో ఆత్మవిశ్వాసంతో ఉన్న అమెరికా..అదే పంథాను భారత్‌పై కొనసాగించాలని చూస్తున్నది. న్యూయా ర్క్ వేదికగా ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. హ్యాట్రిక్ విజయం ద్వారా సూపర్-8 బెర్తు దక్కించుకోవాలన్న పట్టుదలతో ఇరు జట్లు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టైటిల్ ఫేవరేట్ టీమ్ఇండియాకు అమెరికా దీటైన పోటీనిస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. న్యూయార్క్: భారత్, అమెరికా మధ్య పోరుకు రంగం సిద్ధమైంది. బుధవారం నసావు స్టేడియం వేదికగా ఇరు జట్లు ముఖాముఖి తలపడనున్నాయి. టైటిల్ హాట్ ఫేవరేట్లలో ఒకటైన టీమ్ఇండియా..ఇప్పుడిప్పుడే అంతర్జాతీయ క్రికెట్‌లో ఓనమాలు నేర్చుకుంటున్న అమెరికాపై తమ ప్రతాపం చూపించాలన్న పట్టుదలతో ఉంది. పాకిస్థాన్‌పై ఉత్కంఠ విజయమిచ్చిన ఉత్సాహంతో ఉన్న రోహిత్‌సేన..యూఎస్‌ఏపై గెలిచి సూపర్-8 బెర్తు దక్కించుకునేందుకు పక్కా ప్రణాళికతో ఉన్నది. పేరుకు అమెరికా అయినా జట్టంతా ప్రవాస భారతీయులతో కనిపిస్తున్నది. జట్టులో అగ్రభాగం మనోళ్లదే కావడం విశేషం. అసలు అమెరికా జట్టేనా లేక ద్వితీయశ్రేణి భారత టీమ్ అన్న సందేహం కలుగక మానదు. ఇదిలా ఉంటే ఆడిన రెండు మ్యాచ్‌ల్లో రెండింటి గెలిచిన టీమ్ఇండియా టాప్ గేర్‌లో దూసుకెళుతుంటే..అమెరికా తామేం తక్కువ కాదన్నట్లు జోరు కనబరుస్తున్నది. పరీక్ష పెడుతున్న నసావు పిచ్‌పై ఒక అంచనాకు రాలేకపోతున్న రోహిత్‌సేన..అమెరికా జట్టును ఎలా డీల్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. లోస్కోరింగ్ థ్రిల్లర్‌లు నమోదు అవుతున్న మెగాటోర్నీలో భారత్‌కు అమెరికా పోటీనిస్తుందో చూడాలి.

**సూపర్-8 లక్ష్యంగా:**

మెగాటోర్నీలో భారత్ సూపర్-8 లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. గత 11 ఏండ్లుగా ఐసీసీ ట్రోఫీ కోసం చకోరా పక్షిలా ఎదురుచూస్తున్న టీమ్ఇండియా మరీ ఈసారైనా తమ కలను సాకారం చేసుకుంటుందా అన్నది అభిమానుల మెదళ్లను తొలుస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రతీ మ్యాచ్ కీలకం కాబోతున్నది. రెండింట విజయాలతో మెరుగైన స్థితిలో ఉన్న టీమ్ఇండియా అదే గెలుపు జోరు కొనసాగిస్తూ అమెరికా పనిపట్టాలని చూస్తున్నది. అయితే పాకిస్థాన్‌పై మన వాళ్ల బ్యాటింగ్ ప్రదర్శన తర్వాత ఒకింత ఆందోళన కల్గిస్తున్నది. అనూహ్యంగా స్పందిస్తున్న పిచ్‌పై పరుగులు ఎలా రాబట్టాలో తెలియక టీమ్ఇండియా స్వల్ప స్కోరుకే కుప్పకూలింది. అమెరికాపై మళ్లీ అలాంటి పరిస్థితి ఎదురుకాకుండా ఉండేందుకు రోహిత్‌సేన జాగ్రత్త పడే అవకాశముంది. యూఎస్‌ఏతో మ్యాచ్ కోసం పెద్దగా మార్పులు లేకుండానే బరిలోకి దిగే చాన్స్ ఉంది. ముఖ్యంగా వరుసగా విఫలమవుతున్న శివమ్ దూబే స్థానంపై సందిగ్ధత కొనసాగుతున్నది.



**సత్తాచాటాలని:**

ద్వితీయ శ్రేణి భారత జట్టుగా కనిపిస్తున్న అమెరికా..మెగాటోర్నీలో సత్తాచాటాలని చూస్తున్నది. ఇప్పటికే పాకిస్థాన్‌కు దిమ్మతిరిగే ఝలక్ ఇచ్చిన యూఎస్‌ఏ ..భారత్‌కు పోటీనిచ్చేందుకు తహతహలాడుతున్నది. ఉద్యోగాలు, చదువుల కోసం వచ్చి స్థిరపడ్డ ప్రవాస భారతీయుల సమాహారంగా కనిపిస్తున్న అమెరి కా..సొంతగడ్డపై పరిస్థితులను అనుకూలంగా మలుచుకోవాలని చూస్తున్నది. గత మ్యాచ్ హీరో నేత్రవాల్కర్‌కు సూర్యకుమార్ యాదవ్‌తో ఆడిన అనుభవముంది. ఇలా భారత్‌తో ఆడే అవకాశాన్ని దక్కించుకున్న అమెరికా ఏ మేరకు పోటీనిస్తుందో చూడాలి.

జట్ల అంచనా: భారత్: రోహిత(కెప్టెన్), కోహ్లీ, పంత్, సూర్యకుమార్, దూబే, పాండ్యా, జడేజా, అక్షర్, బుమ్రా, సిరాజ్, అర్ష్‌దీప్.

అమెరికా: మోనాంక్‌పటేల్(కెప్టెన్), స్టీవెన్ టేలర్, గౌస్, జోన్స్, నితీశ్, అండర్సన్, హర్మీత్‌సింగ్, జస్‌దీప్‌సింగ్, కెంజిగె, నేత్రవాల్కర్, అలీఖాన్.



## శ్రీలంకకు షాకిచ్చిన వరుణుడు సూపర్ 8లో దక్షిణాఫ్రికా






పొట్టి ప్రపంచ కప్‌లో బోణీ కొట్టాలనే కసితో ఉన్న మాజీ చాంపియన్ శ్రీలంక కు వరుణుడు భారీ షాక్ ఇచ్చాడు. టాస్ పడకుండానే బుధవారం నేపాల్ తో జరగాల్సిన మ్యాచ్ రద్దయ్యింది. వర్షం ఎంతకు తెరిపినివ్వకపోవడంతో గెలుపు బాట పట్టాలనుకున్న లంక ఆశలు అడియాశలయ్యాయి. గ్రూప్ 'డి' నుంచి దక్షిణాఫ్రికా సూపర్ 8కు అర్హత సాధించింది. తద్వారా మెగా టోర్నీలో ఈ దశకు చేరుకున్న తొలి జట్టుగా ఎడెన్ మర్క్‌రమ్ సేన నిలిచింది.

## ఎమ్ఎమ్ఏలో సంగ్రామ్‌సింగ్



ముంబై: మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (ఎమ్ఎమ్ఏ)లో భారత ప్రాతినిధ్యం పెరుగుతూ వస్తున్నది. ఇప్పటికే పూజ తోమర్ అద్భుత విజయాలతో దూసుకెళుతుండగా, తాజాగా సంగ్రామ్ సింగ్ అరంగేట్రానికి రంగం సిద్ధమైంది. ఎమ్ఎమ్ఏలో ఆడబోతున్న తొలి భారత రెజ్లర్‌గా సంగ్రామ్ అరుదైన రికార్డును సొంతం చేసుకోబోతున్నాడు. కామన్వెల్త్ హెవీ వెయిట్ మాజీ చాంపియన్ అయిన సంగ్రామ్..ఎమ్ఎమ్‌లో ఆడేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నని పేర్కొన్నారు. భారత్‌లో ఎమ్ఎమ్ఏకు ఆదరణ అంతకంతకూ పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో తనకు మరింత మద్దతు లభిస్తుందని సింగ్ చెప్పుకొచ్చాడు.

## ఖతార్ వివాదాస్పద గోల్..



ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో భారత జట్టు అనూహ్యంగా వెనుదిరగడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. జూన్ 1న ఖతార్ తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 1-2తో ఓటమి పాలైంది. అయితే.. ఆ మ్యాచ్‌లో ఖతార్ జట్టు వివాదాస్పద గోల్‌తో లబ్ధి పొందింది. బంతి గీత అవతల పడినా కూడా దక్షిణ కొరియాకు చెందిన రెఫరీ కిమ్ వూ సుంగ్ దాన్ని గోల్‌గా ప్రకటించాడు. దాంతో, భారత ఆటగాళ్లు మైదానంలోనే అతడి నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఈ ఓటమితో మూడో రౌండ్‌కు చేరాలనుకున్న భారత జట్టు ఆశలు ఆవిరయ్యాయి. దాంతో, ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. ఖతార్‌కు అనవసరంగా గోల్ ఇచ్చిన రెఫరీ కిమ్‌పై అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య, ఆసియా ఫుట్‌బాల్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసింది. దక్షిణ కొరియా రిఫరీపై ఫిఫా, ఏఎఫ్‌సీలకు కంప్లైట్ చేశామని ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు కల్యాణ్ చౌబే ఓ ప్రకటనలో తెలిపాడు. అసలేం జరిగిందంటే..? దోహా వేదికగా భారత్, ఖతార్‌లు హొరాహొరీగా తలపడ్డాయి. ఇరుజట్లు 1-1తో ఉండగా.. 73వ నిమిషంలో ఖతార్ ఆటగాడు అయెమెన్ కొట్టిన గోల్ గోల్ పోస్ట్ పక్కనున్న గీత అవతలకు వెళ్లింది. వెంటనే ఒకతను ఆ బంతిని వెనక్కి లాగి గోల్ పోస్ట్‌లోకి పంపాడు. నిబంధనల ప్రకారం ఆ గోల్‌ను పరిగణించకూడదు. కానీ, రిఫరీ మాత్రం ఖతార్‌కు గోల్ అనౌన్స్ చేశాడు.


## భారత్‌లో 2025 జూనియర్ హాకీ వరల్డ్ కప్



ఢిల్లీ, నేటిధాత్రి: వచ్చే ఏడాది జరగాల్సి ఉన్న పురుషుల జూనియర్ హాకీ వరల్డ్ కప్‌నకు భారత్ ఆతిథ్యమివ్వనుంది. 2025 డిసెంబర్‌లో ఈ టోర్నీని భారత్‌లో నిర్వహించనున్నట్టు అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. 24 జట్లు తలపడబోయే ఈ టోర్నీ ఆతిథ్య హక్కులు అందజేసినందుకు భారత హాకీ అధ్యక్షుడు దిలీప్ టిర్కీ ఎఫ్ఐహెచ్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. భారత్ చివరి సారిగా 2021 (భువనేశ్వర్)లో ఈ టోర్నీకి ఆతిథ్యమిచ్చింది.

## భారత్ ఫిఫా ఆశలు ఆవిరి

దోహా ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో ఆడేందుకు గాను ఆసియా రీజియన్ నుంచి మూడో రౌండ్‌కు అర్హత సాధించాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో భారత్ 2-1 తేడాతో ఖతార్ చేతిలో ఓటమిపాలైంది. రిఫరీ వివాదాస్పద నిర్ణయంతో 'బ్లూ టైగర్స్' పరాభవాన్ని మూటగట్టుకుని వరల్డ్ కప్ అర్హత రౌండ్లు ఆడే అవకాశాన్ని కోల్పోయింది. భారత్ తరఫున చాంగ్టె 36వ నిమిషంలో ఏకైక గోల్ కొట్టాడు. ఖతార్ నుంచి 74వ నిమిషంలో యూసెఫ్ ఐమెన్, అహ్మద్ (86వ నిమిషంలో) గోల్స్ చేశారు.



neti_dhatri Netidhatri TV netidhatri Netidhatri News 13-06-2024 నేటిధాత్రి



# రవీందర్ రావు నిత్య సేవకుడు

**రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ.**

**హనుమకొండ జిల్లా,నేటిధాత్రి:**
కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కార్యాలయంలో మార్నేని రవీందర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో వరంగల్ నుండి తొలిసారి రాష్ట్ర చైర్మన్ అయినందున శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కారం చేసిన ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ. అనంతరం డాక్టర్ రామకృష్ణ గారు మాట్లాడుతూ టి ఎస్ సి ఏ బి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తరుపున రవీందర్ రావు కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పేద మరియు దళిత రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకునే దిశగా , రైతులను ఆదుకునే పథకాలతో రవీందర్ రావు నిత్యం అందుబాటులో ఉండి అందరికి చాలా సంవత్సరాలనుండి సహాయ సహకారాలు అందిస్తున్నరన్నారు . ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి రైతులు పడే ఇబ్బందులు తెలియజేస్తూ వారికి కావలసిన విధంగా బ్యాంకుల తరఫున లోన్ ఇచ్చే దిశగా రైతులు పడే కష్టాలకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని రామకృష్ణ కోరారు . సానుకూలంగా స్పందించిన చైర్మన్ రవీందర్ రావు కి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎస్సీ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఈర మహేందర్ జోజి రెడ్డి మండల అధ్యక్షులు బుచ్చి రెడ్డి మహేష్ గౌడ్ శ్రీనివాస్ రాజుగారు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలి



**మహబూబాబాద్,నేటిధాత్రి:**
108 సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో సేవలను అందించాలని ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ సూచించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన 108 సిబ్బంది ముఖ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి రోగికి అత్యవసర చికిత్సను అందిస్తూ క్షేమంగా ఆసుపత్రికి చేర్చడంలో 108 పాత్ర మరువలేనిదని అన్నారు. 108ను ఏర్పాటు చేసింది ప్రజలకు సేవ చేయడం కోసంమే అని, పేషంట్లతో మర్యాదగా నడుచుకుంటూ వారిని క్షేమంగా ఆసుపత్రికి చేర్చాలని అన్నారు. అనంతరం పలు వాహనాలలోని రికార్డులను, స్థానిక 1962 వాహనాన్ని ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ తో పాటు పలువురు 108 సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ



సిరిసిల్ల,నేటిధాత్రి:
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు 9.8 జిపిఏ రావడం చాలా మంచి శుభపరిణామమని జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్మన్ జిందం కళ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉపాధ్యాయులు ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయాలని 10 జీపీఏ లు వచ్చే విధంగా విద్యార్థుల్ని తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు సైతం ఉపాధ్యాయులు బోధించే విద్యను శ్రద్ధగా పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు మంచి విద్యను అందిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఈఓ రమేష్ కుమార్, డిఆర్డిఓ శేషాద్రి, ఎంఈఓ దూసరఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎల్, శారద ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయండి

**పరకాల ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత**


**పరకాల నేటిధాత్రి:**
గురువారం రోజున పరకాల పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశము (వరంగల్ ఎంపీ అభినందన సభ) నిర్వహించబడునని ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య వరంగల్ పార్లమెంటు పరిధిలోని ఎంఎల్ ఏ లు,ప్రజా ప్రతినిధులు మరియు పరకాల నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొంటున్నారని కావున పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆయా మండల,పట్టణ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మండల,పట్టణ పార్టీ కార్యవర్గం, జడ్పీటీసీలు ఎంపీపీలు,మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ఎంపీ టీసీ మాజీ సర్పంచులు,పిఏసిఎస్ చైర్మన్లు, గ్రామ,బూత్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ఎన్ ఎస్ సి ఐ, యువత,మహిళ,మైనార్టీ, ఎస్సీ,రైతు వివిధ డిపార్ట్మెంట్ల అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తప్పక సకాలంలో హాజరై విజయవంతం చేయాలనీ పరకాల ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత కోరారు.

## ఎంపీపీ చేతుల మీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ



**తంగళ్ళపల్లి ,నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ పడగల మానస రాజు చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర స్వామి కందుకూరి రామా గౌడ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రు తదితరులు పాల్గొన్నారు

# సిద్ధమైన ఫ్లడ్ రెస్క్యూ టీమ్



**జైపూర్, నేటిధాత్రి:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ పరిధిలో వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో, వరదలలో చిక్కుకున్న ప్రజలను రక్షించడం కొరకు ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఒక కానిస్టేబుల్ మరియు స్పెషల్ పార్టీ నుండి 20 మంది కానిస్టేబుల్ మొత్తం 44 మందికి హైదరాబాద్ నాగోల్ లోని ఎన్ డి ఆర్ ఎఫ్ శిక్షణ కేంద్రంలో వారం రోజులపాటు శిక్షణ ఇప్పించి నిష్ణాతులైన ఫ్లడ్ రెస్క్యూ టీం ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా బుధవారం రోజున ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఫ్లడ్ రెస్క్యూ టీం ముందస్తు అప్రమత్తతలో భాగంగా ప్రమాదంలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలని ఒక డెమో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్,మంచిర్యాల కలెక్టర్ బి.సంతోష్ , మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్ పాల్గొని ఫ్లడ్ రెస్క్యూ టీం సభ్యుల ప్రదర్శనని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం సిపి మరియు మంచిర్యాల్ కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్ గారు, గోదావరిఖని ఏసిపి రమేష్ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,మంచిరాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ రామగుండం సిఐ అజయ్ బాబు,ఆర్ఐ కు శ్రీనివాస్, వామనమూర్తి, దామోదర్, రామగుండం ఎస్ఐ సతీష్ హాజీపూర్ ఎస్సై సురేష్, యన్ డి ఆర్ ఎఫ్ టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్.

నల్లబెల్లి, నేటిధాత్రి:
మండలంలోని శనిగరం, గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కక్కెర్ల రేష్మ మృతి చెందగా బుధవారం గౌడ జన హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మృతి చెందిన యువతి స్వగృహానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆయన వెంట గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, తాళ్ల పెల్లి సురేష్ గౌడ్, గిరగాని నర్సయ్య గౌడ్, కక్కెర్ల రాజు గౌడ్, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి గౌడ్, గిరి గౌడ్, సుమన్ గౌడ్, పోగాకు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి సీఎం గా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సంబరాలు



**వనపర్తి నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వనపర్తి జిల్లా నందమూరి బాలకృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో ఈ వనపర్తి రాజీవ్ చౌక్ లో బాణాసంచాలు కాల్చి , స్వీట్లు పం చారు ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీను , డిబాలరాజు , కోమారి దస్తగిరి, గంధం కృష్ణయ్య ,ఏ చిన్నయ్య , కె లక్ష్మయ్య , హుస్సేన్ , రాజు మేస్త్రి , మేదరి బాలయ్య , శాంతన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మా వేతనం పెంచాలి

**పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి: సిఐటీయు డిమాండ్**



**కరకగూడెం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. నేటిధాత్రి:**
మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాగి జావా, టిఫిన్ వండినందుకు వేతనం పెంచి ఇవ్వాలని సమ్మె సందర్భం గా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలో సంఘం జనరల్ బాడీ సమావేశం తాటి లక్ష్మి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను తక్షణమే పెంచాలని మెస్ చార్జీలు పెంచాలని, గత సంవత్సరం వేతనాలు బిల్లులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని కోడిగుడ్లు టెండర్ విధానం ద్వారా నేరుగా పాఠశాలకు సరఫరా చేయాలని వారు అన్నారు గత విద్యా సంవత్సరంలో కార్మికులు సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారన్నారు సమస్యలు పరిష్కారం పక్షంలో మళ్లీ సమ్మెకు వెనుకాడబోమని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు పాఠశాలల్లో వంట షెడ్, వంట పాత్రలు, గ్యాస్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ సంధ్య కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు గొగ్గలి భద్రకాళి, కార్యదర్శి రమాదేవి ఉపాధ్యక్షురాలు తాటి లక్ష్మి, ఆవుదొడ్డి మంగమ్మ, ఇర్పా సారక్క, ఢిల్లీ లక్ష్మీబాయి, కొమరం మల్లక్క, వజ్జ మంగమ్మ, పార్వతి రమణ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా పథకం కోసం కౌలు రైతులను
# గుర్తించడం ఎలా?

హసన్ పర్తి / నేటిధాత్రి:
తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రైతు భరోసా పథకం ఒకటి. రైతు భరోసా సహాయాన్ని కేవలం భూమి పట్టా ఉన్న రైతులకు కాకుండా, కౌలు రైతులకు, భూమి లేని వ్యవసాయ కూలీలకు కూడా వర్తింపజేయడం ఈ హామీలో అతి ముఖ్యమైన అంశం. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది కాబట్టి, తక్షణమే కౌలు రైతులను గుర్తించే ప్రక్రియ చేపట్టాల్సి ఉంది. లేకపోతే, పాత పద్ధతిలోనే రైతు భరోసా సహాయం అందిస్తే, మళ్ళీ కౌలు రైతులకు అన్యాయం జరుగుతుంది. రైతు భరోసా పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు పాటించాలి? ఈ పథకం కోసం నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించే సమయంలో కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి. వ్యవసాయం చేయని వాళ్ళకి రైతు బంధు డబ్బులు పెద్ద ఎత్తున వెళ్తున్నాయి కానీ వాస్తవంగా సాగు చేస్తున్న లక్షలాది మందికి కౌలు రైతులకు అందట్లేదనీ, ఉన్నోళ్లకు కేసీఆర్ ప్రభుత్వం ఎక్కువ డబ్బులిస్తున్నది, లేనోళ్లకు ఇవ్వటం లేదనీ, పెద్ద ఉద్యోగాలు, వ్యాపారాలు ఉన్న వాళ్ళకి కూడా ఎకరాలతో నిమిత్తం లేకుండా లక్షల రూపాయలు ఇస్తున్నారనీ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు పథకం పై మెజారిటీ ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తిన విషయం మనకు తెలుసు. ఆ అసంతృప్తి బీఆర్ఎస్ పై అసెంబ్లీ ఎన్నికలలో వ్యతిరేకతకు కూడా ఒక ముఖ్యమైన కారణంగా పని చేసింది. వ్యవసాయం చేయని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, నగరవాసులకు వేల కోట్లు అందించే రైతు బంధు పథకాన్నిఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కూడా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి**

రైతు భరోసా ఇచ్చే భూమికి గరిష్ట పరిమితి విధించడం, ఉద్యోగాలు, ఇతర అధిక ఆదాయం ఉన్నవారిని మినహాయించడం, భూమిని కౌలుదారు సాగు చేస్తున్న చోట సాగుదారుకే మద్దతు ఇవ్వాలన్న సంకల్పం %-% వీటిని అమలు చేయడానికి అధికారంలో ఉన్న పార్టీకి రాజకీయ నిబద్ధత అన్నిటి కంటే ముఖ్యం. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పొలిటికల్ కమిట్మెంట్ చూపించాలి. శాఖ సిబ్బంది క్రాప్-బుకింగ్ సమయంలో నమోదు చేయడాన్ని కూడా ఆధారంగా స్వీకరించవచ్చు. దరఖాస్తు చేసుకున్న వ్యక్తి తాను పేర్కొన్న భూమిలో కౌలు సాగు చేస్తున్న విషయం లో అనుకూలంగా ఆధారాలు లభిస్తే, యజమాని నుండీ నిర్దిష్టంగా అభ్యంతరాలు లేకపోతే , ఆ దరఖాస్తును అధికారులు ఆమోదించాలి.
ఆమోదించిన దరఖాస్తుల ఆధారంగా మండల రెవెన్యూ అధికారి ఆయా దరఖాస్తుదారులకు “భూ అధీకృత సాగుదారులు”గా 2011 చట్టం ప్రకారం గుర్తింపు కార్డును మంజూరు చేసి అందజేయాలి. గుర్తింపు కార్డు పొందిన సాగుదారుల జాబితాను సదరు భూమి వివరాలు, ఆధార్ నెంబర్ తో బాటు తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా, రాష్ట్ర వ్యవసాయశాఖకి, బ్యాంకులకి పంపించాలి. గుర్తింపు కార్డు మంజూరు చేసిన సాగుదారులందరినీ పంట బీమా, రైతు బీమాతో సహా ప్రభుత్వ పథకాలన్నింటికీ అర్హులు చేయాలి. ఆయా సర్వే నెంబర్లలో రైతు భరోసా లబ్ధిదారులుగా గుర్తించి వారి ఆధార్ లింకు అయిన బ్యాంకు అకౌంటుల లోకి రైతు భరోసా సొమ్ము జమ చేసే ఏర్పాటు చేయాలి. కౌలు రైతులకు పంట రుణాలు కూడా ఇచ్చే విధంగా బ్యాంకులను ఒప్పించాలి.
ఒకవేళ ఈ సంవత్సరం ఈ పని ప్రారంభం కాకపోతే, రాబోయే ఐదేళ్ళూ కానే కాదు.
రాజు, హసన్ పర్తి (రిపోర్టర్)

# రేషన్‌కార్డుదారులకు గుడ్‌న్యూస్ మరోసారి గడువు పొడిగించిన కేంద్రం

**జైపూర్,నేటిధాత్రి:**
ఈ రోజుల్లో అన్నింటికి ఆధార్‌ను అనుసంధానం చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఎందుకంటే మోసాలు జరుగకుండా, అక్రమాలు జరుగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. పాన్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు ఇలా ఎన్నో రకాల వాటికి ఆధార్‌తో అనుసంధానం చేయాలని నిబంధనలు తీసుకువస్తుంది. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద రేషన్ తీసుకునే లబ్ధిదారులకు రేషన్ కార్డులను ఆధార్‌తో అనుసంధా నించడానికి ప్రభుత్వం మూడు నెలల గడువును పొడిగించింది. 2024 సెప్టెంబర్ 30 వరకు వినియోగ దారులు రేషన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవచ్చని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ నోటిఫికే షన్‌లో పేర్కొంది. మునుపటి నోటిఫికే షన్‌లో, జూన్ 30, 2024 వరకు దీనికి సమయం ఇచ్చారు. ఫిబ్రవరి 2017లో, పిడిఎస్ కింద ప్రయోజ నాలను పొందేందుకు ప్రభుత్వం రేషన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడాన్ని తప్పనిసరి చేసింది. అయితే, దాని గడువు ఇప్పటి వరకు అనేక సార్లు పొడిగించింది.
నోటిఫికేషన్ ప్రకారం, నిర్ణీత గడువులోగా రేషన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. లేదా ఆధార్ లేని లబ్ధిదారులు దాని కోసం దరఖాస్తు చేసి దాని రుజువును సమర్పించాలి. చాలా మంది పీడీఎస్ వినియోగదారులు ఇప్పటికే తమ రేషన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారు. అప్పటి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి డిసెంబర్ 20, 2023న లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో, ఇప్పటి వరకు 99.8 శాతం రేషన్



కార్డులు ఆధార్‌తో అనుసంధానించబడి ఉన్నాయని చెప్పారు.

**ఎలా అప్‌డేట్ చేయాలి?**

రేషన్ కార్డ్ ఈ కేవైసీ ని పొందడానికి మీ ఆధార్ కార్డ్ అప్‌డేట్ చేసి ఉండాలి. అందులో నమోదు చేసిన బయోమెట్రిక్ వివరాల ప్రకారం రేషన్ కార్డు అప్‌డేట్ చేయబడుతుంది. మీ ఆధార్ కార్డ్ అప్‌డేట్ కాకపోతే మీరు ముందుగా దాన్ని అప్‌డేట్ చేసుకోవాలి. రేషన్ కార్డు ఈ కేవైసీ కోసం మీరు రేషన్ పొందే దుకాణానికి వెళ్లాలి. అయితే మీరు రేషన్ కార్డు సమాచారాన్ని ఆన్‌లైన్‌లో కూడా తనిఖీ చేయవచ్చు. ఒక్కో రాష్ట్రానికి ప్రత్యేక సైట్‌ను రూపొందించారు. మొత్తం సమాచారాన్ని నమోదు చేసిన తర్వాత మీరు రేషన్ కార్డు సమాచారాన్ని తనిఖీ చేయవచ్చు. దీని తరువాత సభ్యులందరూ వెళ్లి బయోమెట్రిక్ ప్రకారం ఈ కేవైసీ చేయించుకోవాలి.

# పెన్షనర్ల కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**ఆల్ పెన్షనర్ల అండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం : రాష్ట్ర కార్యదర్శి టి సీతారాం**

**మరిపెడ: నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగులు ఆల్ పెన్షనర్ల సమస్యలను పెండింగ్లో ఉన్నాయని వారికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని ఆల్ పెన్షనర్స్ హ్యాండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సీతారాం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాదె అశోక రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో రెండు కొత్త ప్రభుత్వాలు కొలువి తీరాయని, కానీ ఈ ప్రభుత్వాలు పెన్షనర్ల సకాలంలో బిల్లులు చెల్లించకుండా , ఉన్నబడ్జెట్ ను ఎన్నికల ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఖజానాలో నిధులు లేవని మంత్రివర్గ సహచరులు పదేపదే చెబుతున్నారని తెలిపారు. ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, త్వరలో మా సంఘం ఆధ్వర్యంలో పిఆర్సి తదితర సమస్యలు సాధన కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. అట్లాగే మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ స్థలం



కేటాయించి ఒక భవన నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యేను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరయ్య మండల కార్యదర్శి జి వీరయ్య తొర్రూర్ కార్యదర్శి కే వెంకటాచారి, నాగేశ్వరరావు, ప్రేమలత,ఎస్ వీరస్వామి, ఇద్దయ్య,వాల్యా, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**జనాటిక్ వ్యాధి బాధితులకు 45000రూపాయలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచినా బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు**

ములుగు టౌన్,నేటిధాత్రి:
ఈ రోజు ములుగు జిల్లా లోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి రవి కుమారులకు కొంత కాలం నుండి జనాటిక్ వ్యాధి తో బాధపడుతున్నారనే ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులామర్రి లక్ష్మణ్ రావు తమ పార్టీ కార్య కర్త లైన అరెల్లి రవినీ చూసి ఎంతో బాధపడ్డారు ఎంతో కొంత సహాయం చేయాలనే ఆలోచన తో మానవ దృక్పథం తో పార్టీ కార్యకర్త అయిన ఆరెల్లి రవి కుమారులకు 5 నెలలకు సరిపడా అయ్యే మెడికల్ ఖర్చులకు బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులామర్రి లక్ష్మణ్ రావు 45 వేల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ద్వారా లో పంపించి



వారి కుటుంబానికి బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ఆరెందుల రాధిక కుమార్ బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉయ్యాల రాజన్న పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999